# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 13, ఏప్రిల్ 2025 16 పేజీలు


## మహిళా సాధికారతే కాంగ్రెస్ లక్ష్యం



9లో.. శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి,ఎమ్మెల్యే కవ్వంపల్లి

2 లో..



# గులాబి జెండానే తెలంగాణకు శ్రీరామ రక్ష



- 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- డిల్లీ పార్టీలు రెండు ఒక్కటే
- ఒక్కటి చెప్పులు మోసే పార్టీ
- మరొకటి సంచులు మోసే పార్టీ
- మాజీ మంత్రి కేటీఆర్

ఈ సభ తర్వాత అనేక కార్యక్రమాలు రాష్ట్రంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. పార్టీ అద్యక్షుడినీ ఎన్నిక ఉంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.. రాష్ట్రంలో ఉన్న అన్ని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో ప్రతి నియోజక వర్గం నుంచి ఎంపిక చేసిన వంద మందికి శిక్షణ ఇస్తామన్నారు..క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు..

2 లో..

**కరీంనగర్, ప్రభాతవార్త:** డిల్లీ పార్టీలు రెండు ఒక్కటే, అందులో ఒకటి సంచులు మోసే పార్టీ మరొక్కటి చెప్పులు మోసే పార్టీ అని మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సంచలన వాఖ్యలు చేశారు.. ఆ రెండు పార్టీల వల్ల తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందన్నారు.. శనివారం కరీంనగర్ లో ఆయన పర్యటించారు. మొదటగా కరీంనగర్ నగరంలోని బొమ్మకల్లో గల చల్మెడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.. అనంతరం చింతకుంటలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మిట్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. గులాబి జెండనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఏప్రిల్ 27న ఎల్కతుర్తిలో 1200 ఎకరాల విస్తీర్ణంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.. అందుకోసం అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు..

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్



- ముగ్గురు మావోయిస్టులు మృతి
- మృతుల్లో మట్వాడ ఏరియా కమిటీ మెంబర్ పూనెం అనిల్ మృతి

2 లో..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నది అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మట్వాడ ఎల్‌వోఎస్ కమాండర్ ఏరియా కమిటీ మెంబర్ పూనెం అనిల్ మృతిచెందారు. మరో ఇద్దరి మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో 12 బోర్ రైఫిల్ యొక్క ముక్కలు, సింగిల్ షాట్ రైఫిల్స్, పేలుడు పదార్థాలు, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

2 లో..



# కొండంతా కాషాయవర్ణమే

- కొండగట్టులో ఘనంగా హనుమాన్ చిన్న జయంతి
- భక్తులతో పోటెత్తిన అంజన్న ఆలయం
- వేలాది భక్తుల మాల విరమణ

**మల్యాల, ప్రభాతవార్త :** కొలిచే భక్తుల కొంగు బంగారం కొండగట్టు అంజన్న సన్నిధి శ్రీ స్వామివారి చిన్న జయంతి సందర్భంగా శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది, మూడు రోజులపాటు జరిగే జయంతోత్సవాల్లో భాగంగా దీక్షలు స్వీకరించిన భక్తులు తమ మాల విరమణకు వేల సంఖ్యలో కొండగట్టుకు తరలివస్తున్నారు, దీంతో కొండగట్టు ఆలయ పరిసరాన్ని కాషాయవర్ణమయ్యాయి,కాగా రెండవ రోజు చైత్ర పౌర్ణమి శనివారం కావడంతో శ్రీ స్వామివారి జయంతి పురస్కరించుకొని శ్రీ స్వామివారికి ఆలయం తరఫున పట్టు వస్త్రాల అలంకరణ చేపట్టి,ప్రత్యేక అభిషేకాలు, సహస్ర పుష్పాలంకరణ, పంచామృత అభిషేకాలు, స్వామి వారికి ప్రీతికరమైన 1105 అరటి పండ్లు సమర్పించి రజక పూజ నిర్వహించారు.

# గులాబి జెండానే తెలంగాణకు శ్రీరామ రక్ష

**మొదటి పేజి తరువాయి..**

సభ్యత్వాల నమోదు కార్యక్రమం డిజిటల్ పద్ధతిలో ఉంటుందన్నారు... విజయవంతంగా 24 సంవత్సరాలు నుంచి కొనసాగుతున్న పార్టీ బిఆర్ఎస్ అని తెలిపారు. ప్రాంతీయ పార్టీకి మంచి గుర్తింపు వచ్చింది..సభ పర్మిషన్ కోసం అప్లై చేశాము, తప్పకుండా పర్మిషన్ వస్తుందన్నారు.60 లక్షల సభ్యత్వాలు కలిగి ఉన్న పార్టీ అని తెలిపారు.లక్షలాదిగా సభకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలివస్తారని అందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు... గత బిఆర్ఎస్ పార్టీ పాలనలో హంగామా చేసిన డిల్లి పార్టీలు ఇప్పుడు జట్టు కట్టాయా అని ప్రశ్నించారు.. గతంలో ఉన్న దర్యాప్తు సంస్థలు ఏం అయ్యాయి అని అడిగారు.. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్,మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల ఈశ్వర్,సతీష్ బాబు,పుట్ట మధు, రసమయి బాలకిషన్, రవి శంకర్, జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణ రావు, చల్మెడ కళాశాల చైర్మన్ లక్ష్మీ నరసింహారావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.





# కొండంతా కాషాయ వర్ణమే





**మొదటి పేజి తరువాయి..**

అంతే కాకుండా, అమ్మవారికి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారలకు ప్రత్యేక అలంకరణ జరిపి పూజలు నిర్వహించారు, శ్రీ స్వామివారి వెనకాల వెలిసిన క్షేత్ర పాలకుడు శ్రీ బేతాళ స్వామి వారి సన్నిధిలో కూడా అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, జయంతి వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి అంజన్న దీక్షలు చేపట్టిన భక్తులు వేలాదిగా తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ లైన్ లో నిలబడ్డారు, ఒకవైపు దీక్ష పరులు మరోవైపు సాధారణ భక్తులతో ఆలయ క్యూ లైన్ లన్నీ నిండిపోయి శ్రీ స్వామివారి దర్శనానికి సుమారు రెండు గంటలు సమయం పట్టింది, ఇదిలా ఉండగా దీక్షపరులు తమ మాల విరమణకు క్యూ లైన్ లలో నిలబడి విరమణ అనంతరం పుణ్యస్నానాలు చేసి శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు, దిగువ స్టేజి నుండి కొండపైకి ఉచిత ఆర్టీసీ బస్సులను భక్తులు వినియోగించుకున్నారు, జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి ఇరువైపులా దీక్ష స్వాముల వాహనాలు పాదయాత్రలతో రద్దీ మయమయ్యాయి, అంతేకాకుండా కొండగట్టు జైశ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణ లతో మారు మోగింది, ఇదిలా ఉండగా, కొండపైన వసతుల లేని మూలంగా, అనేకమంది భక్తులు కొండపైన ఆగకుండానే ఎప్పటికప్పుడు దీక్షలు విరమించుకుని వెళ్లిపోవడంతో పాటు,, అనేక ప్రాంతాల దీక్ష పరులు జయంతి రోజు శ్రీ స్వామివారిని దర్శించుకోవడం ఆనందగా వచ్చి వెళ్లడం వల్ల కొండ పైన పొద్దంతా మామూలుగానే రద్దీ కొనసాగింది, అయితే సోదర ప్రాంతాల నుండి కాలినడకన బయలుదేరిన దీక్ష స్వాములు మాత్రం మూడు నాలుగు రోజుల నుండి పాదయాత్రలు చేసి కొండపైకి చేరుకొని దీక్ష మీరు మనకు వేచి ఉండడంతో రాత్రిళ్ళు కూడా భక్తుల రద్దీ పోటెత్తింది, జయంతి ఉత్సవాలు ఆదివారం ముగుస్తున్నందున శనివారం అర్ధరాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు కూడా నిరంతరం భక్తుల రద్దీ కొనసాగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.



**జయంతి ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే**

హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అని అన్నావ్ శ్రీ సాయినాథకి ప్రత్యేక పూజలు జరుగుతున్న అనంతరం తీర్థప్రసాదాలు అందించారు, అనంతరం అధికారులతో కలిసి ఆలయంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు,





# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

పట్టణంలోని హనుమాన్ దేవాలయాలు హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పెద్ద బజార్ హనుమాన్ దేవాలయం, పాత హనుమాన్ దేవాలయం, గాంధీనగర్, పద్మ నగర్ నెహ్రు నగర్ శాంతినగర్ హనుమాన్ దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు ఆలయాలలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. శాంతినగర్ హనుమాన్ దేవాలయం లో సాయంత్రం హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**మొదటి పేజి తరువాయి..**

ఈ ఎన్‌కౌంటర్‌పై బీజాపూర్ జిల్లా ఎస్పీ డా.జితేందర్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ... ఇంద్రావతి నది అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల సమాచారం మేరకు బీజాపూర్ డీఆర్‌జీ, దంతెవాడ ఎస్టీఎఫ్, కోబ్రా బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో అంబేలి పేలుడు సూత్రధారి పూనెం అనిల్ మృతిచెందాడని తెలిపారు. ఇతనిపై రూ.5లక్షల రివార్డు ఉందన్నారు. 2025 సంవత్సరంలో భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇప్పటి వరకు జిల్లాలో 86 మంది హార్డ్‌కోర్ మావోయిస్టులు మృతిచెందారని, వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధిలో 173 మందిని అరెస్టు చేశామని, మరో 179 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారన్నారు. ఎన్‌కౌంటర్ అనంతరం ఘటన ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.

## దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు**



**వీణవంక, ప్రభాత వార్త:**
దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపియేనని జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి తిరుపతి రెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శనివారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గావ్ ఛలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కృష్ణా రెడ్డి మాట్లాడుతూ... 45 ఏళ్ల ప్రస్థానంలో ప్రపంచంలో ఏ పార్టీకి లేని విధానం, సిద్ధాంతం కలిగి వుందన్నారు. అంతే కాకుండా అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా కొనసాగుతుందన్నారు. ఈ పార్టీ అనేక పోరాటాలు, త్యాగాలతో ఈ స్థాయి కి ఎదిగిందన్నారు. దీనికి ఎంతో మంది మహనీయులు కృషి చేశారన్నారు. సబ్ కా సాత్... సబ్ వికాస్ ధ్యేయంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ పాలనపై దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికి ఉన్న విశ్వాసంతో బిజెపి ప్రభుత్వము మూడవసారి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్, జిల్లా కార్యదర్శి నరసింహారాజు, జిల్లా నేతలు సంపత్ రావు, పుప్పాల రఘు, నేతలు వినోద్, ఉడుత కుమార్, తిప్పని సమ్మయ్య, వీరాస్వామి, బూత్ అధ్యక్షులు ఓదెలు, అరవింద్, రాపర్తి శ్రీనివాస్, సంతోష్, రాకేష్, ఐలవేని శ్రీనివాస్, మహేందర్ తో తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు పొడిగించాలని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ కుల, ఆదాయ, ధ్రువీకరణ సర్టిఫికెట్లు జారిలో జాప్యం వల్ల చాలా మంది దరఖాస్తుకు నోచుకోవడం లేదన్నారు. సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలా చూడాలని అధికారులను డిమాండ్ చేశారు. అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అందగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పని కావడం లేదన్నారు. ఇప్పటికే లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వారు ఇంకా లక్షల్లో ఉన్నారని తెలిపారు. దీన్ని బట్టి చూస్తే నిరుద్యోగ సమస్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేని వారు ఎంత ఉన్నారో అర్థమవుతుందన్నారు. నిరుద్యోగులకు దాదాపు పది రోజులైనా గాని ధ్రువీకరణ పత్రాలు రావడంలేదని, ఇదేమిటని తహసిల్దార్ కార్యాలయంలో అడిగితే లేనిపోని కారణాలు చెబుతున్నారని తెలిపారు. నేటి నుంచి మూడు రోజుల పాటు బ్యాంకు సెలవుల దృష్ట్యా ప్రభుత్వం ఈ సమస్యలన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఇంకో వచ్చే వారం రోజులపాటు దరఖాస్తు తేదీని పొడిగించాలని అనిల్ కోరారు.

# మొరాయిస్తున్న మీసేవ, రాజీవ్ వికాస్ వెబ్‌సైట్

-సర్వర్లు డౌన్
- మీసేవలో ఆప్లై కాని దరఖాస్తులు
- డౌన్‌లోడ్ కాని సర్టిఫికెట్లు
- నిరుద్యోగుల ఇబ్బందులు

కొనరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకునే యువకులు సర్వర్లు పని చేయక ఇబ్బందులు పడుతున్నారు. మీసేవలో వివిధ సర్టిఫికేట్ల కోసం దరఖాస్తు చేసుకోవడం నుంచి సర్టిఫికేట్లు డౌన్‌లోడ్ చేసుకోవడం, రాజీవ్ యువ శక్తి పథకానికి దరఖాస్తు చేసుకోవడం సమస్యగా మారింది. మరో రెండు రోజుల్లో గడువు తేదీ ముగుస్తుండగా సర్వర్లు డౌన్ కావడంతో యువకులు మీ సేవ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

## మీ సేవ సర్వర్లు డౌన్

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే వారికి కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రాలు కావాలి. అవి మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. మీ సేవలో సర్టిఫికేట్లకు సంబంధించిన వెబ్ సైట్ గత రెండు రోజులుగా మొరాయిస్తున్నది. గత నెలాఖరులో ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 4వ తేదీన ముగిసిపోవాల్సి ఉండగా, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందారు. దీంతో ఈ నెల 14 వరకు పొడగించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని దరఖాస్తు చేసుకునేందుకు నిరుద్యోగులు, ఔత్సాహికులంతా ఆన్‌లైన్, మీసేవ సెంటర్ల ఆశ్రయించారు. అయితే మీ సేవ ద్వారా సర్టిఫికేట్లకు సంబంధించిన వెబ్ సైట్ గత రెండు రోజులుగా మొరాయిస్తున్నది. గత నెలాఖరులో ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 4వ తేదీన ముగిసిపోవాలి ఉండగా, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందారు. దీంతో ఈ నెల 14 వరకు పొడగించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని దరఖాస్తు చేసుకునేందుకు నిరుద్యోగులు, ఔత్సాహికులంతా ఆన్‌లైన్, మీసేవ సెంటర్ల వద్ద క్యూ కడుతున్నారు. సోమవారంతో దరఖాస్తులకు గడువు ముగిసిపోతున్న నేపథ్యంలో యువత దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ సెంటర్లకు కొండంత ఆశతో వస్తున్న వెబ్ సైట్ పని చేయకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆన్‌లైన్ సెంటర్ల వద్ద పడిగాపులు పడుతున్నారు. ఒక్కోసారి సైట్ పని చేసినప్పటికీ సమాచారమంతా నింపుతూ చివరి పేజీకి వెళ్లిన తర్వాత పేజీ పని చేయడం లేదంటూ కనిపిస్తోంది. దీంతో చేసేదేమీ లేక నిరాశతో వెనుదిరుగుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి సైట్ సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## సర్టిఫికేట్లకు కూడా దరఖాస్తు కావడం లేదు

– చందనగిరి రాంబాబు, కొనరావుపేట

రాజీవ్ యువశక్తి పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కావాలని అంటున్నారు. వాటి కోసం దరఖాస్తు చేద్దామంటే సర్వర్ పని చేయడం లేదని నిర్వాహకులు చెబుతున్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికేట్లు కూడా రావడం లేదు. దీంతో గ్రామాల యువకులు ఇబ్బందులు పడుతున్నారు.

# నికార్సైన కమ్యూనిస్టు యోధుడు స్వర్గీయ కాంతారావు

సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

ప్రభాతవార్త ఎలిగేడు:

కమ్యూనిస్టు భావాలతో స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న నికార్సైన కమ్యూనిస్టు యోధుడు తానువర్తి కాంతారావు అని సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు శనివారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమర యోధుడు తానువర్తి కాంతారావు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా చాలా మాట్లాడుతూ కాంతారావు విలువలతో కూడిన నాయకుడు అన్నారు విప్లవ కమ్యూనిస్టు భావాలతో స్వాతంత్రం కోసం పోరాటం చేసిన తొలి తరం యోధుడు కాంతారావు అన్నారు కమ్యూనిస్టులు కాంతారావును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు వీరి వెంట సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కలవేని శంకర్ ఏఐటియుసి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి సునీల్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి మేకల దాసు మాజీ ఎంపీపీ తానువర్తి స్రవంతి మోహన్రావు మాజీ సర్పంచ్ అర్జున పెళ్లి వెంకటేశ్వరరావు సీనియర్ సిపిఐ నాయకుడు తాళ్లపల్లి లక్ష్మణ్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## బాలుడి వీపు విమానపు మోత

-కమిలిన దద్దులతో తల్లడిల్లిన తల్లి

-ఉపాధ్యాయుడి తీరుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



విద్యార్థి బాగోగులు చూసుకొని విద్య నేర్పాల్సిన ఉపాధ్యాయుడు తన ఆక్రోసాన్ని ప్రదర్శించాడు. ఉపాధ్యాయునికి ఉన్న కోపము ఒక బాలుడి వీపు విమాన మోత మోయించాడు. బాలుడి కమిలిన వీపు చూసి తల్లి తల్లడిల్లింది. వీపుపై బాధడంతోపాటు ఎత్తి ఎత్తి బాలుడిని కిందకు కుదిపాడు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలోని ప్రాథమిక



పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న ఆరేళ్ల బాలుడు లవన్ సాయినీ కొట్టిన ఉపాధ్యాయుడు దేవరాజు తీరుపై శనివారం చర్చనీయాంశంగా మారింది. ఉపాధ్యాయుడు కొట్టిన దెబ్బలకు బాలుడి వీపు దద్దులతో కమిలిపోయింది. విషయం తెలిసిన వెంటనే బాలుడి తల్లి జ్యోతి కుటుంబీకులతో పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడి వ్యవహార తీరుపై మండిపడ్డారు. ఒక పసి బాలుడిని కమిలిపోయే విధంగా కొట్టడం ఏమిటని అక్కడున్న సిబ్బందిని నిలదీశారు. ఉపాధ్యాయుడిని తమ వద్దకు పిలిపించాలని డిమాండ్ చేశారు. అప్పటికే ఉపాధ్యాయుడు పాఠశాలలో అందుబాటులో లేకపోవడం తక్షణం కమిలిన గాయాలతో విద్యార్థి తల్లి ఉపాధ్యాయుడిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇదే ఉపాధ్యాయుడు దేవరాజు గత కొద్ది రోజుల క్రితం మండల పరిధిలోని నర్మాల పాఠశాలలో ఒక విద్యార్థిపై ఇదేవిధంగా వ్యవహరించారు. అప్పట్లో తీవ్ర వివాదం కాగా ఉపాధ్యాయుడిని అక్కడి నుండి ఇక్కడికి బదిలీ చేయగా అతని తీరు మాత్రం ఏమాత్రం మారడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక బాలుడిపై ఉపాధ్యాయుడు ప్రవర్తించిన తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన జరిగిన సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెలవుపై వెళ్లగా ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం విద్యార్థిని కొట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఉపాధ్యాయిని తీరుపై విచారణ ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ బాలుడిపై ఉపాధ్యాయుడు దేవరాజ్ ప్రవర్తించిన తీరుపై తగిన విచారణ జరపనున్నట్లు ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ అన్నారు. కమిలిపోయే విధంగా విద్యార్థిని కొట్టడం సరైనది కాదన్నారు. ఇదే విషయమై మండల విద్యాధికారి గంగారాం దృష్టికి తీసుకెళ్లగా ఉపాధ్యాయిని తీరుపై సంబంధిత జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. బాలుడు పై ఉపాధ్యాయుడు అలా ప్రవర్తించడం విచారకరమన్నారు.

## పేకాట శిబిరాలపై పోలీసులు మెరుపు దాడి

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామ శివారులో మానేరు వాగు వద్ద కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు బోయినిపల్లి పోలీసులు అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా అక్కడ ఆరుగురు వ్యక్తులు పేకాడుతూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. వారి నుండి రూ. 8200 నగదు, ఆరు సెల్ ఫోన్లు, రెండు బైకులు పోలీసులు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

## కేంద్ర పథకాల గురించి వివరిస్తున్న బిజెపి నాయకులు

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో గావు చలో బస్తి చలో ప్రోగ్రాం లో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆదేశాల మేరకు పోత్కపల్లి గ్రామంలోని శివాలయం లో శుద్ధి చేసి అలాగే అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించినారు అలాగే గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించినారు కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలో ని ప్రజలకు వివరించి గ్రామ లో ఉన్న పెద్దలతో కలిసి భారతీయ జనతా పార్టీని గెలిపిస్తే తెలంగాణలో అప్పుల కుప్పగా ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని ప్రతి ఇంటింటికి వెళ్లి రైతులకు ఇస్తున్నటువంటి పీఎం కిసాన్ గురించి రైతులకు అదేవిధంగా రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించినారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల ఇంచార్జ్ కొమ్ము తిరుపతి, పుల్లూరి పృథ్వీరాజ్, తాజుద్దీన్, పుల్ల సదయ్య గౌడ్, పులి కొమురయ్య, తీర్థాల కుమార్, ఎంబాడి కుమార్, తుడి రాజేందర్. దాత రాకేష్ ,కొరెంగుల నవీన్, మేడుదుల రాజు, చెర్లపల్లి రాజు ,పర్శ కృష్ణ, , కలకొండ సంపత్ రెడ్డి, చేదురు రమేష్, సంపత్ పాల్గొన్నారు

## సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో వైద్య శిబిరం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పట్టణంలోని శాస్త్రి నగర్ లో గల సోషల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహంలో గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కొందరు విద్యార్థులకు మందులు అందించారు. వైద్యసిబ్బంది హాస్టల్ లోని వంట శాల, డైనింగ్ హాల్, పిల్లల పడక గదులు, టాయిలెట్స్ తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఏ ఎం ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## హనుమాన్ దీక్షపరులకు విరాళం అందజేత

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం వడకా పూర్ శివాలయంలో హను మాన్ జయంతి సందర్భంగా అదే గ్రామానికి చెందిన ఎన్నారై గుంత లచ్చయ్య హనుమాన్ దీక్ష పరుల అన్నప్రసాద కార్యక్రమానికి 25 వేల రూపాయలు దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. విరాళం అందించిన ఎన్నారై గుంత లచ్చయ్య కు హనుమాన్ దీక్ష పరులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మజ్జిగ, పులిహోర పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గోదావరిఖనిలోని లక్ష్మి నగర్ యూత్ ఆధ్వర్యంలో వ్యా పార కూడలి వద్ద శనివారం మజ్జిగ, పులిహోర పంపిణీ చేప ట్టారు. ఈ కార్యక్రమానికి 50వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ గణ్ముకుల తిరుపతి హాజరై మజ్జిగ, పులి హోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్, రాకేష్, శివ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**...ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సన్న బియ్యం పంపిణీ పై బీజేపీ రాజకీయం చేస్తుంది**

**రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**



కథలాపూర్, ప్రభాతవార్త

అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. కథలాపూర్ మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. కథలాపూర్ మండల కేంద్రంలో శ్రీ గుంటి పెరుమల్ల ఆంజనేయ స్వామి వారి జాతర మహోత్సవంలో ప్రభుత్వ విప్ పాల్గొని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు...ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు.. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నా మని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగల వాన వల్ల నష్ట పోయిన రైతులకు ఆదుకున్నామని పేర్కొన్నారు.. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు. సన్న బియ్యం పై బీజేపీ రాజకీయం చేస్తుందితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పై బిజెపి వారు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.. కొందరు ఫ్లెక్సీలు కట్టి మేం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పు కుంటున్నారని, బిజెపి వారు పంపిణీ చేస్తే మీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యాన్ని ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు...రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని. బిజెపి ప్రభుత్వం ఇలాంటి పథకాలను తమ రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్, కథలాపూర్, రుద్రంగి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, చిలకల తిరుపతి, వెలిచాల సత్యనారాయణ, లింగారావు ధనుంజయ్, కట్ట శంకర్ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త

## కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు నాయకుల సస్పెండ్

భీమారం, ప్రభాతవార్త

భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎండి చాంద్ పాషా, గడ్డం జీవన్ రెడ్డి అను వారిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఇద్దరు నాయకులు గత కొంతకాలంగా పార్టీ పేరు చెప్పి పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ క్రమశిక్షణ రహిత్యంగా వ్యవహరిస్తున్నందుకు గతంలో సోకాజ్ నోటీసులు ఇచ్చినప్పటికీ అయినా వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడం వల్ల పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో పాటు సభ్యత్వం రద్దు చేస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎవరు కూడా క్రమశిక్షణ రాహిత్యంగా, పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయ జయంతి ఉత్సవాలు

పెద్ద సంఖ్యలో పాల్గొన్న స్వాములు, భక్తులు



**కోరుట్ల, ప్రభాతవార్త** పట్టణంలోని మెయిన్ రోడ్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు వద్దండి శ్రీకాంత్, శ్రీధర్, శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, పుష్పాలంకరణ చేపట్టారు. ఈ వేడుకల్లో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోరుట్ల జడ్జి కె. పావని, కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు కల్లూరు రోడ్డు, జవహర్ రోడ్, గాంధీ రోడ్, వేములవాడ రోడ్, అల్లమయ్యగుట్ట, ఏసుకొని గుట్ట, శ్రీ సాయిబాబా ఆలయంలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆంజనేయ స్వామి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆయా ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ఆయా ఆలయాల నిర్వాహకులతో పాటు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఈవో విక్రం జూనియర్ అసిస్టెంట్ నరసయ్య మాజీ కమిటీ సభ్యులు గుంటుగా జ్ఞానేశ్వర్ గాన్లోజి రాజయ్య అన్నం హరీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్యఅనీల్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎంబేరి నాగభూషణం, గుంటుక సురేష్, తిరుమల గంగాధర్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో వంజరి భవన్ భూమి పూజకు ఎంపీ అరవింద్ కు ఆహ్వానం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



వేములవాడలో నిర్మించబోయే వంజరి భవన్ భూమి పూజ మహోత్సవానికి హాజరు కావాలని జగిత్యాల జిల్లా వంజరి సంఘం అధ్యక్షులు బొమ్మల శంకర్ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను నిజామాబాద్ లో వారి నివాసంలో శనివారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులాచారిని కలిసి ఈ భూమి పూజా కార్యక్రమం పాల్గొనాలని ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ వంజరి సంఘం ఉపాధ్యక్షులు మాస్టర్ శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాలేరు (గడ్డం) శ్రీనివాస్ గోపాల్ శ్రీనివాస్ మరియు మాయవార్ సాయిరాం నిజామాబాద్ వంజరి సంఘం జిల్లా అధ్యక్షులు బోనేకర్ భూమన్న వంజర సంఘం నాయకులు పోతాన్కర్ లక్ష్మీ మ్నారాయణ మాస్టర్ శంకర్ మామిడిపల్లి వాస్తవ్యులు గంగోని సంతోష్ మరియు సత్తకపల్లి వాస్తవ్యులు నల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగూడెం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు

భీమారం, ప్రభాతవార్త



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం రోజున హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామివారికి ఆలయ కమిటీ వారిచే, ఆంజనేయ స్వామి దీక్ష స్వామలచే ఆలయ పండితులు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ ఆధ్వర్యంలో పిజెడ్సి లయన్ అల్లాడి శోభప్రవీణ్ సౌజన్యంతో కోరుట్ల పట్టణంలోని పాత మున్సిపల్ భవనం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా బాటసారుల, ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గుంటుక చంద్ర ప్రకాష్, ఆర్సీ పోతని ప్రవీణ్ కుమార్, డిస్ట్రిక్ట్ లీడర్ అల్లాడి ప్రవీణ్ కుమార్, క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ గుంటుక కవిత, క్లబ్ ప్రెసిడెంట్ పోతని శ్రీలత, ట్రెజరర్ మంచాల రోజా రమణి, పిజెడ్సీలు అల్లాడి శోభ, మంచాల జగన్, లయన్ ఎలిమెల్ల రామ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఏస్ఎఫ్ఐ 5వ మహాసభలను విజయవంతం చేయండి

**( పరకాల ప్రభాత వార్త)** జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో రాష్ట్ర మహాసభల పోస్టర్స్ విద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లా డుతూ ఈ రాష్ట్ర మహాసభలు ఈనెల 25, 26, 27, తేదీల్లో ఖమ్మం జిల్లాలో జరుగ నున్నాయని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభల్లో చర్చలు జరిపి భవిష్యత్తు పోరాటాలను రూపొంది స్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల పూర్తిగా నిరక్ష ్యం వహిస్తుందన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను ఎనిమిది వేల కోట్లకు పైగా పెండింగ్ లో పెట్టిందని వెంటనే వాటిని విడు దల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ , పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ ,అజయ్, కుమార్, ప్రణయ్ ,విజయ్, బంటి పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ అప్లికేషన్ దారుల అవస్థలు...?

**14 తో ముగియ నున్న గడువు..**
**పనిచేయని రాజీవ్ యువ వికాస్ సర్వర్లు..**
**మొరాయిస్తున్న సైట్లు. . గత మూడు రోజుల నుండి సర్వర్ లన్ని డౌన్.. ఇలా అయితే రాజీవ్ యువ వికాస్ కు అప్లై చేసేది ఎలా...?**
**తమలో తామే ప్రశ్నిస్తున్న సామాన్య జనం..**

బీర్ పూర్-ప్రభాతవార్త:




జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో 17 గ్రామపంచాయతీ గ్రామాలు ఉండగా ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత ఉపాధి కల్పన కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి సాంకేతిక లోపంతో సమస్యలు తలెత్తడంతో ఏ విధంగా అప్లై చేసేదని ఎవరిని అడగాలో ఈ సమస్యను ఎవరికి చెప్పాలో తెలియక ఎవరికి వారె మీసేవ సెంటర్ల వద్ద ఆన్లైన్ సెంటర్ల వద్ద కు వెళ్లి సైట్లు పనిచేస్తున్నాయా లేదా అని ఆరా తీస్తూ ఎప్పుడు పనిచేస్తాయి అని పడిగాపులు పడుతూ తమ అప్లికేషన్ పూర్తి అవుతాదో లేదో అని చెప్పి ఎదురు చూస్తున్నారు.

**గత మూడు రోజుల నుండి సర్వర్లన్నీడౌన్..**

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసే క్రమంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తరచూ సర్వర్ డౌన్ అవుతోంది. దీంతో దరఖాస్తు దారులు సతమతం అవుతున్నారు. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించిన మూడు వారాల వ్యవధిలో బీర్పూర్ మండలంలో చాలామంది అప్లై చేసుకు న్నారు. అయితే నాలుగైదు రోజులుగా ఈ పథకానికి సంబంధించి వెబ్సైట్లో సాంకేతిక సమస్యలతో దరఖాస్తు ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

**పనిచేయని రాజీవ్ యువ వికాస్ సర్వర్లు**

వెబ్సైట్ తెరిచి వివరాలు నమోదు చేస్తున్న క్రమంలో ఒకసారిగా వెబ్ పేజీ నిలిచిపోతుంది. ఎంతసేపటికి పేజీ ముందుకు సాగకుండా స్తంభించిపోతుంది. దీంతో తిరిగి వెబ్సైట్ను తెచ్చి దరఖాస్తు ప్రక్రియ మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తుందని వాపోతున్నారు. ఫలితంగా దరఖాస్తు ప్రక్రియలో తీవ్ర గందరగోళం నెలకొంది.

**14వ తేదీతో ముగియనున్న గడువు..**

యువ వికాస పథకం దరఖాస్తు ప్రక్రియ ఈనెల 14వ తేదీతో ముగియనుంది. సాంకేతిక సమస్యలు తలెత్తడంతో దరఖాస్తుదారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో ఎవరి దృష్టికి తీసుకోనీ వెళ్లాలో ఎవరికి చెప్తే సర్వర్ల సమస్య సలువు అవుతుందో తెలియక తమ అప్లికేషన్ ప్రక్రియ ఎలాగైనా పూర్తి చేయాలని నిరంతరం మీ సేవల వద్ద ఆన్లైన్ సెంటర్ల వద్ద జనం పడిగాపులు పడుతూ సామాన్య జనం సతమతం అవుతున్నారు. ఎంత పడి కాపులు పడినా అప్లికేషన్ ప్రక్రియ ముందుకు సాగడం లేదని ఏం చేయాలో పాలు పోవడం లేదని సామాన్య జనలు తెలుపుతున్నారు.

**వరుస సెలవులు...**

గడువు ముగిసేలోగా మండలంలో పెద్ద మొత్తంలో దరఖాస్తులు చేసుకుంటారని అనుకున్నప్పటికీ సాంకేతిక సమస్యలతో దరఖాస్తుల జోరుకు బ్రేక్ పడింది. చాలామంది అప్లికేషన్ చివరి దశలో సమర్పించాలని ఎదురు చూసి చివరగా కొన్ని రోజుల నుండి సర్వర్ లన్ని పనిచేయకపోవడంతో సర్వర్లు డౌన్ కావడంతో తమ అప్లికేషన్ ప్రక్రియ పూర్తి అవుతాదో లేదో అని ఎలా పూర్తి చేయాలో తెలియక తమలో తాము ఆందోళన పడుతూ నోటిదాకా వచ్చిన ఆహారం నోటికి అందకుండా పోయే అవకాశం ఉందని ప్రభుత్వం ద్వారా ప్రకటించిన పథకానికి తమ అప్లికేషన్ సమర్పించకపోవడం ద్వారా అర్హత సాధించలేకపోతమని వాపోతున్నారు. మరోవైపు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ప్రభుత్వ సెలవులు ఎక్కువగా వచ్చాయి ఉగాది, రంజాన్, జగ్గీ వన్ రామ్ జయంతి, రెండో శనివారం, అంబేద్కర్ జయంతి, ఇలా ఏడు రోజులకు పైబడి సెలవులు రావడంతో కొన్నిసార్లు రెవెన్యూ సేవలో కూడా జాప్యం ఏర్పడి అప్లికేషన్ దార్లకు ఇబ్బందులు ఎదురైనట్టు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా సామాన్య జనం కు మేలు జరగాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పథకం అందరికీ అందేలాగా చూడాలని సర్వర్ డౌన్ల కు సంబంధించిన ఇష్యులను సాధ్యమైనంత తొందరగా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించాలని కోరుతున్నారు.

# అల్ఫోర్స్‌లో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



విద్యార్థులకు ప్రారంభం నుంచి నాణ్యతమైన విద్యనందించాలని , వారికి అన్ని విషయాల పట్ల అవగాహన వచ్చే విధంగా ప్రోత్సాహం అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు . జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ లోని ఆల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో, విద్యానగర్లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో, శివ వీధిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటు వంటి గ్రాడ్యుయేషన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యత విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందని మరియు విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటీ పరీక్షలలో అగ్రగామిగా ఉంటారని చెప్పారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు నాణ్య తమైన విద్యతో పాటు ప్రోత్సాహంతో అందిస్తూ పలు విషయాల పట్ల సమగ్రంగా అవగాహన పెంపొందించాలని సూచించారు పాఠశాల విద్యా ప్రణాళికలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేయడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ చాలా చక్కటి వినూత్నంగా కార్యక్రమాన్ని చేపడుతున్న నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినం దించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి పలు నాటికలు, నృత్యాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుకలు

రాయికల్ ప్రభాతవార్త:

రాయికల్ పట్టణంలోని నాగారం హనుమాన్ ఆలయంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్స వాలతో స్వామివారికి 54 కలిశాలతో ఘనంగా అభిషేకాన్ని నిర్వహించారు. జయంతి ఉత్సవానికి హనుమాన్ మాల ధార స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ సీతమ్మను కనుగొన్న ఆనందంలో హనుమంతుడు అశోక వనాన్ని ధ్వంసం చేసి, రావణ సైనికులను హతమారుస్తాడని అనంతరం రావణాసురుని సైన్యం హనుమంతుని తోకకు నిప్పంటించగా ఆ తోకతో హనుమంతుడు సగం లంకను దహనం చేయగా హనుమంతుడు రావణ సైన్యంపై విజయం సాధించి నం దుకు గుర్తుగా చైత్ర శుద్ధ పౌర్ణమి రోజును హనుమంతుని విజయోత్సవంగా, జయంతిగా హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపడుతారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, ధర్మకర్తలు రాయిళ్ల ప్రభాకర్, ఓజ్జాల రాజిరెడ్డి, నోముల జ్యోతి, సందేల గణేష్, కల్లెడ



రాజు, సిర్ప మణిదీప్, మనోజ్, అర్చకులు మునుగోటి భరత్ శర్మ, సాయి, సుధీర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల ఇంటోస్‌లో అద్భుత విజయాలు


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం 202425 సంవత్సరానికి గాను ఇండియన్ నేషనల్ టాలెంట్ రీసెర్చ్ ఒలింపియాడ్ తుది దశ ఫలితాల్లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ జగిత్యాల ఒకటవ బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 139 బహుమతులు గెలుచుకున్నారు విజేతల బహుమతులు గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ ఒకటి 1వ బహుమతి ట్యాబ్ 12వ నుండి 5వ స్థాయిల వరకు స్పెషల్ ప్రైజులు 9కన్సోలేషన్ బహుమతులు 46 గోల్డ్ మెడల్స్ 76 ఒకటవ 2వ తరగతి విద్యార్థుల కోసం ఎనిమిది ప్రత్యేక బహుమతులు గెలుపొందారు ఈ విజయాన్ని గౌరవిస్తూ డైరెక్టర్ శ్రీమతి మల్లెంపాటి శ్రీ విద్యా చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ విద్యార్థులను అభినందించారు ఇంటోస్ వ్యవస్థాపకులు శ్రీ జగదీష్ కమిటీ హెడ్ పి.టి. ఉషా డైరెక్టర్ మధుమిత ఎం విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు ఇది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచే విజయం ఈ ఘనత సాధనలో భాగస్వామ్యం అయిన టీచర్లు తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

# జగిత్యాల వార్త

## డాక్టర్ పేట భాస్కర్‌కు కళాశ్రీ సన్మానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



దళిత బంధు, రాజకీయ విశ్లేషకుడు, గాయకుడు డాక్టర్ పేట భాస్కరకు ఇటీవల డాక్టరేట్ అందుకున్న సందర్భంగా శనివారం జగిత్యాల కు విచ్చేసిన సందర్భంగా కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఘనంగా ఆత్మీయా సన్మానం చేశారు. డాక్టర్ పేట భాస్కర్ కళా రంగానికి, రాజకీయ రంగంలో అందిస్తున్న సేవలు ముందు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయాని కళాశ్రీ గుండేటి రాజు కొనియాడారు. డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ జగిత్యాల ప్రాంత వాసుల ఆదరాభిమానాలు వేల లేనివని మీ ప్రోత్సహం నాకు మరింత భాద్యతను పెంచుతాయాని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలె శంకర్, దుమాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో,ట్రెసా సంఘాల ఆధ్వర్యంలో కొండగట్టులో చలివేంద్రం ఏర్పాటు

**-ప్రారంభించిన అదనపు కలెక్టర్ బి.ఎస్.లత**

భక్తులకు పండ్లు పంపిణీ చేసిన టీఎన్జీవో ట్రెస్సా నాయకులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలోనికొండగట్టు దేవస్థానం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా టీఎన్జీవో , ట్రెస్సా ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి భక్తులకు మంచినీరు, మజ్జిగ , పండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.యస్.లత ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు మంచినీరు, పండ్లు మరియు మజ్జిగ అందించారు. మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు టీఎన్జీవో ఉద్యోగులను మరియు ట్రెస్సా ఉద్యోగులను అడిషనల్ కలెక్టర్ అభినందించారు. జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.మధుసూదన్ గారు కార్యక్రమానికి విచ్చేసి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ఉద్యోగ సంఘ నాయకుల ను అభినందంచారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు ట్రెస్సా జిల్లా అధ్యక్షులు ఎండి. వకీల్ గారి ఆధ్వర్యంలో నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొని భక్తులకు చలివేంద్రం ద్వారా సేవా కార్యక్రమాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, హన్మంత రెడ్డి, తాసిల్దార్లు మునిందర్, రమేష్, కృష్ణ, వరప్రసాద్ మరియు టిఎన్జిఒ నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవీందర్, సుగుణాకర్, మధుకర్, రాజేందర్, రాజేశం, ఖాజీం, కరుణాకర్, సాజిద్, ఆనంద్, రాజుకుమార్, విక్రమ్, భూమేష్, అరుణ, మల్యాల, కొడిమ్యాల మండల ఉద్యోగులు పాల్గొన్నారు.

## బండపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్

చందుర్తి ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

చందుర్తి మండలం బండపల్లి రెండవ అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉన్నారులకు పుట్టినరోజు, గర్భిణీలకు బాలింతలకు ఐసిడిఎస్ ప్రాముఖ్యత, 1000 రోజుల ప్రణాళిక పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల, గర్భవతులు, బాలింతల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు, అలాగే చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వజ్ర, గర్భవతులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:




పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో శనివారం ఓంకారేశ్వర దేవాలయం లో గల ఆంజనేయ స్వామి విగ్రహానికి హనుమాన్ జయంతి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది మారుతి శర్మ శాస్త్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహింపబడ్డాయి అనంతరం వాసవి క్లబ్ గ్రేటర్ మెట్పల్లి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పున్నస్కరించుకొని స్థానిక కాశి బాగ్ దేవాలయంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు ప్రారంభించడం జరిగింది 100 లీటర్ల మజ్జిగ మరియు చల్లటి మంచినీరుని దేవాలయానికి వచ్చిన భక్తులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కొందురి రాజేష్ కార్యదర్శి జిల్లా నవీన్ కోశాధికారి ముక్క నరేష్ కుమార్ వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ ఎల్మీ రవి కుమార్ కొత్త నవీన్ చిట్టిమెల్లి శ్రీనివాస్ చిటికేసి రంజిత్ పుల్లూరి సనత్ కోట సతీష్ రేగళ్ల సాయిరాం పాల్గొనడం జరిగింది.

# రైస్ మిల్లులో అగ్ని ప్రమాదం

మెట్ పల్లి,ప్రభాతవార్త:





మండలంలోని కొండ్రికర్ల గ్రామంలోని మహాలక్ష్మి ౖ రైస్ మిల్లులో శనివారం తెల్లవారు జామున అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా.. ఈ ప్రమాదంలో సుమారు రూ. 2కోట్లు ఆస్తి నష్టం జరిగినట్లె మిల్లు యజమాని గంగారెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే..యజమాని కథనం ప్రకారం..తెల్లవారు జామున ప్రమాదవశాత్తుగా రైలు మిల్లులో నుంచి దట్టమైన పొగతో కూడిన మంటలు రావడాన్ని అక్కడే లారీ లోనుండి ధాన్యాన్ని దించిన కూలీలు గమనించి,యజమాని గంగారెడ్డితో పాటు అగ్నిమాపక అదికారులకు సమాచారం అందించారు.వెంటనే సంఘటన స్థలానికి అగ్ని మాపక సిబ్బంది చేరుకుని మంటలు ఆర్పివేశారు. ఇట్టి అగ్ని ప్రమాదంలో రైస్ మిల్లు షెడ్ తో పాటు ,సుమారు 5వేల క్వింటాళ్ల వరి ధాన్యం,80వేల పాత,10వేల కొత్త గోనె సంచులు కాలి బూడిదైనట్లు తెలిపారు. అగ్నిప్రమాదం వల్ల సుమారు రూ. 2కోట్ల ఆస్తి నష్టం జరిగిందని యజమాని గంగారెడ్డి ఆవేదనతో తెలిపారు.రైస్ మిల్లును సివిల్ సప్లయి అధికారులు,ఆర్ ఐ ఉమేష్ ,పోలీసులు పరిశీలించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.

# మెట్‌పల్లి వార్త

## వేములవాడలో వంజరి భవన్ భూమి పూజకు ఎంపీ అరవింద్‌కు ఆహ్వానం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



వేములవాడలో నిర్మించబోయే వంజరి భవన్ భూమి పూజ మహోత్సవానికి హాజరు కావాలని జగిత్యాల జిల్లా వంజరి సంఘం అధ్యక్షులు బొమ్మల శంకర్ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను నిజామాబాద్ లో వారి నివాసంలో శనివారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.అలాగే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులాచారిని కలిసి ఈ భూమి పూజా కార్యక్రమం పాల్గొనాలని ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ వంజరి సంఘం ఉపాధ్యక్షులు మాస్టర్ శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాలేరు (గడ్డం) శ్రీనివాస్ గోపాల్ శ్రీనివాస్ మరియు మాయవార్ సాయిరాం నిజామాబాద్ వంజరి సంఘం జిల్లా అధ్యక్షులు బోనేకర్ భూమన్న వంజర సంఘం నాయకులు పోతన్కర్ లక్ష్మీ నారాయణ మాస్టర్ శంకర్ మామిడిపల్లి వాస్తవ్యులు గంగోని సంతోష్ మరియు సత్తకపల్లి వాస్తవ్యులు నల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షలో అరవింద విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

మెట్ పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షలో మండలం లోని ఆత్మకూర్ గ్రామంలో అరవింద విద్యానికేతన్ కుచెందిన 16మంది విద్యార్థులు ప్రతిభ చాటి గురుకుల పాటశాలల్లో సీట్లు పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల బలరాం మూర్తి శనివారం తెలిపారు.గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి లో ప్రవేశాలకు పరీక్షలు నిర్వహించగా ఇదే పాటశాలకు చెందిన చిలివేరి యశ్విని స్టేట్ 112,జిల్లా 2వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.ఒకే పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థులకు వివిద గురుకుల పాఠశాలల్లో సీట్లు రావటం ఆనందదాయకంగా ఉందని కరస్పాండెంట్ గంగుల బలరాం మూర్తి పేర్కొని, విద్యార్థులను అభినందించారు.అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు విద్యార్థులును పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

## జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేసిన తెలుగు భాష ఉపాధ్యాయులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంస్కృతం ను ద్వితీయ భాషగా ప్రవేశపెట్టాలి అనే చర్యలను నిలుపుదల చేయాలని నిరసిస్తూ జగిత్యాల తెలుగు అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఈరోజ ఇంటర్మీడియహ జిల్లా విద్యాధారి ని కలిపి వినతి పత్రం సమర్పించారు ఇంటర్మీడియట్ విద్యలో ద్వితీయ సంస్కృతమును అమలు చేయడం ద్వారా మాతృభాష తెలుగు ప్రమాదంలో పడే ప్రమాదంలో పడే అవకాశం ఉందని కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంటుందని భవిష్యత్తులో తెలుగు ఉన్నత విద్యను చదివే వారి సంఖ్య తగ్గి తెలుగు భాష ఉనికి పెను ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున సంస్కృత భాషను ద్వితీయ భాషగా ప్రవేశపెట్టాలని అనే చర్యలు మానుకోవాలని లేనిచో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలుగు భాష ఉపాధ్యాయులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇ మహేశ్యం, యం. మహేష్, జి. సంతోష్ కే ప్రేమలత వై రామారావు కే పద్మ ఎస్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు

## రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని ధరూర్ క్యాంపు కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అనంతరం హన్మాజీపేట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి జాతర ఆహ్వాన పత్రికను అందజేసిన హన్మాజీపేట మాజీ సర్పంచ్ దామోదర్ ఆలయ కమిటీ సభ్యులుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జన్మోత్సవా శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ మాజీ కౌన్సిలర్ వొద్ది శ్రీలత సీనియర్ నాయకులు వెంకటేశ్వర్రావు గంగారెడ్డి మాజీ సర్పంచ్ లు ప్రవీణ్ దామోదర్ ప్రతాప్ తదితరులు ఉన్నారు

## పలు రూరల్ గ్రామాలలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వాడవాడలు తిరుగుతూ హనుమాన్ ఆటపాటలతో నృత్యాలతో శోభ యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దాతను సన్మానించిన గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల అభయ హస్త ఆంజనేయస్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణదాత తుమ్మల అశోక్ రెడ్డి ని శనివారం గ్రామస్తులు సన్మానించారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తుమ్మల అశోక్ రెడ్డి శోభారాణి దంపతులు వ్యాపార రిత్యా నిజామాబాదులో స్థిరపడ్డారు. స్వగ్రామం పై ఉన్న మక్కువతో తమ సొంత ఖర్చుతో తల్లిదండ్రులైన తుమ్మల లక్ష్మారెడ్డి రత్నమ్మల జ్ఞాపకార్థం అభయ హస్త ఆంజనేయస్వామి ఆలయానికి ప్రహరీ గోడ, గేటు నిర్మించారు. ఇట్టి నిర్మాణానికి రూపాయలు 6.50 లక్షల తమ సొంత డబ్బులను విరాళంగా అందజేశారు. కాగా ప్రహరీ గోడ, గేటు పనులు పూర్తి కావడంతో ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, కొత్తల్ల దామోదర్ రెడ్డి, నేరెళ్ల నారాయణ, బోడ రాజయ్య, నల్ల గంగనరసయ్య, బోడ రమేష్, ఆకుల గోపాల్, బోడ నవీన్ రెడ్డి, రాజేశుని నారాయణ హనుమాన్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన జిల్లా అధ్యక్షులు గోపి

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో బిజెపి సీనియర్ కార్యకర్త మామిండ్ల మల్లయ్య కుమారుడి వివాహ విందుకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు,మాడుగుల లింబాద్రి,బిజెపి మండల సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్,సందేవేని రాజు, సిరిసిల్ల వంశీ, చిందం నరేష్,భట్టు పిర్యా బందారి మహేష్, బోడ వెంకటి, పోతారం నరేష్,మామిండ్ల మోహన్,బానోత్ శ్రీనివాస్ నాయక్,బానోత్ పెద్దరాజు,రఘుపతి తదితరులు పాల్గొన్నారు

# సామాజిక బాధ్యత నిర్వర్తించడం అభినందనీయం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

వృత్తి నిబద్ధతతో పాటు సామాజిక బాధ్యతను గౌరవిస్తూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ అన్నారు, శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో డిటిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఉపాధ్యాయ సంఘం ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అన్నారు. విద్యార్థులకు విద్యను అందించడంతోపాటు ప్రతి ఉపాధ్యాయుడు తమ వంతు సామాజిక బాధ్యత నెరవేర్పించడానికి ముందుకు రావాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు మరిన్ని చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి ఎస్ గంగారం, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మారుపాక బాల ఎల్లయ్య, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఎర్ర సత్యనారాయణ గౌడ్,



డిటిఎఫ్ మండల అధ్యక్షులు షీలా కుమార్. ప్రధాన కార్యదర్శి దోసల మధు, జిల్లా కార్యదర్శి ఎం విష్ణు ప్రసాద్, డిటిఎఫ్ కార్యకర్తలు దైత శ్రీనివాస్, శనిగరం ఆనందం, దోసెల శ్రీనివాస్, సంపత్ కుమార్, కుమ్మర వేణి శ్రీనివాస్, పాశం తిరుపతిరెడ్డి, మిట్టపల్లి దేవేంద్రం, ఎండి బద్రుద్దీన్ ఖాన్, ఎం రాజు, భరత్ రెడ్డి, చింతల రాజు లుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి వీపు విమానపు మోత

### కమిలిన దద్దులతో తల్లడిల్లిన తల్లి

### ఉపాధ్యాయుడి తీరుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



*గంభీరావుపేట, ప్రభాతవార్త*

:విద్యార్థి బాగోగులు చూసుకొని విద్య నేర్పాల్సిన ఉపాధ్యాయుడు తన ఆక్రోసాన్ని ప్రదర్శించాడు. ఉపాధ్యాయునికి ఉన్న కోపము ఒక బాలుడి వీపు విమాన మోత మోయించాడు. బాలుడి కమిలిన వీపు చూసి తల్లి తల్లడిల్లింది. వీపుపై బాధడంతోపాటు ఎత్తి ఎత్తి బాలుడిని కిందకు కుదిపాడు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలోని ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న ఆరేళ్ల బాలుడు లవన్ సాయినీ కొట్టిన ఉపాధ్యాయుడు దేవరాజు తీరుపై శనివారం చర్చనీయాంశంగా మారింది. ఉపాధ్యాయుడు కొట్టిన దెబ్బలకు బాలుడి వీపు దద్దులతో కమిలిపోయింది. విషయం తెలిసిన వెంటనే బాలుడి తల్లి జ్యోతి కుటుంబీకులతో పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడి వ్యవహార తీరుపై మండిపడ్డారు. ఒక పసి బాలుడిని కమలిపోయే విధంగా కొట్టడం ఏమిటని అక్కడున్న సిబ్బందిని నిలదీశారు. ఉపాధ్యాయుడిని తమ వద్దకు పిలిపించాలని డిమాండ్ చేశారు.



అప్పటికే ఉపాధ్యాయుడు పాఠశాలలో అందుబాటులో లేకపోవడం తక్షణం కమిలిన గాయాలతో విద్యార్థి తల్లి ఉపాధ్యాయుడిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇదే ఉపాధ్యాయుడు దేవరాజు గత కొద్ది రోజుల క్రితం మండల పరిధిలోని నర్మాల పాఠశాలలో ఒక విద్యార్థిపై ఇదేవిధంగా వ్యవహరించారు. అప్పట్లో తీవ్ర వివాదం కాగా ఉపాధ్యాయుడిని అక్కడి నుండి ఇక్కడికి బదిలీ చేయగా అతని తీరు మాత్రం ఏమాత్రం మారడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక బాలుడిపై ఉపాధ్యాయుడు ప్రవర్తించిన తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన జరిగిన సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెలవుపై వెళ్లగా ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం విద్యార్థిని కొట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఉపాధ్యాయిని తీరుపై విచార!! ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్బాలుడిపై ఉపాధ్యాయుడు దేవరాజ్ ప్రవర్తించిన తీరుపై తగిన విచారణ జరపనున్నట్లు ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ అన్నారు. కమిలిపోయే విధంగా విద్యార్థిని కొట్టడం సరైనది కాదన్నారు. ఇదే విషయమై మండల విద్యాధికారి గంగారాం దృష్టికి తీసుకెళ్లగా ఉపాధ్యాయిని తీరుపై సంబంధిత జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. బాలుడు పై ఉపాధ్యాయుడు అలా ప్రవర్తించడం విచారకరమన్నారు.

# కేంద్ర ప్రభుత్వా నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది

## మాలోత్ లక్పతి నాయక్ మండల అధ్యక్షులు

*,,వీర్నపల్లి ప్రభాత వార్త //*

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వారోత్సవాలలో భాగంగా వీర్నపల్లి మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్ పతి నాయక్ ఆధ్వర్యంలో శనివారం రోజు వీర్నపల్లి మండల కేంద్రంలో క్రియశిల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ వీర్నపల్లి మండల ఇంచార్జ్ మార్త సత్తయ్య రావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుందని,రేషన్ బియ్యం పంపిణీ కేంద్రమే ఇస్తుందని అన్నారు ఇ జి ఎస్ నిధుల ద్వారా గ్రామాలలో సిసి రోడ్లు కేంద్ర ప్రభుత్వ మే వేయిస్తుందని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో లేరని అన్నారు వచ్చే స్థానిక ఎన్నికల్లో



బీజేపీ అభ్యర్థుల విజయానికి మండల నాయకులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు ఉపాధ్యక్షులు మాడుగుల లింబాద్రి బీజేవైఎం మండల అధ్యక్షులు బండారి మహేష్ ,సీనియర్ నాయకులు , బట్టు పీర్య మాలోత్ ప్రకాష్ బోనోత్ శ్రీనివాస్, పోతారం నరేష్, భూక్య రమేష్, తౌటు గోవర్ధన్, మహేందర్, దేవరాజు, తిరుపతి సాయి క్రియాశీల సభ్యులు భూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా హనుమాన్ జయంతి

*ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 12 ,ప్రభాతవార్త :*

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి లోని కొత్త కుంట శ్రీ దాసాంజనేయ ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను శనివారం రోజున జరిపారు. జయంతి సందర్భంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించారు. స్వామివారికి చందనాభిషేకం, హోమం, పూర్ణాహుతి, బలిహరణం కార్యక్రమాలను రాచర్ల విద్యాసాగర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఆలయ అర్చకులు బుగ్గ శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు. అనంతరం భక్తులకు, స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం స్వామి వారిని గ్రామ పురవీధుల కుండా ఊరేగించారు. మహిళలు మంగళ హారతులు సమర్పించి ముక్కులు తీసుకున్నారు. .



# సిరిసిల్ల వార్త

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త:*

దేశ రాజ్యాంగాన్ని పరి రక్షి ంచడం ప్రతి ఒక్కరి భాద్యత అని మండల కాంగ్రెస్ అ ధ్యక్షులు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. కంది కట్కూర్ గ్రామంలో మండల ఇన్చార్జ్ సూర దేవరాజు ఆధ్వం ్యంలో శనివారం నిర్వహించిన జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో బాగంగా చేపట్టిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో పాల్గొన్నారు.గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రజలందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు.అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి ఈ పాదయాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి వెంకట్, మండల, మాజీ ఎంపీపీలు ఉట్నూరు వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య,రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, బైరెడ్డి మహేందర్ రెడ్డి, మహిళా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, మైనార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఎండి జమాల్, యాస తిరుపతి, కిషోర్ గౌడ్, అమర్ గౌడ్,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిగుల విజయ్, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ లు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని మాజీ ఎంపిటిసి వొగ్గు నర్సయ్య యాదవ్ అన్నారు.మండల కేంద్రంలోని యువత ఏర్పాటు చేసిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు శనివారం బహుమతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలలో పాల్గొన్నారు. విజేతగా నిలిచిన ఎలుగందల జట్టుకు మొదటి బహుమతి యువజన సంఘం అధ్యక్షుడు ఉప్పల అమరేందర్ 20 వేల నగదును అందజేశారు. రన్నర్ గా నిలిచిన తంగళ్లపెల్లి జట్టుకు10 వేల నగదు ను మాజీ ఎంపిటిసి వొగ్గు నర్సయ్య అందజేశారు.వారు మాట్లాడుతూ యువత సన్మార్గములో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూనబోయిన బాలరాజు,మామిడి రాజు,కొత్తశ్రీనివాస్ రెడ్డి, గొడుగు నర్సయ్య , అంతగిరి వినయ్ , తిప్పారపు శ్రవన్, గౌతమ్,రాకం సుమన్, నిర్వహకులు దాసరి జనార్దన్, యాససన్నీ, నిఖీల్, బాబుక్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా వాసికి అరుదైన పురస్కారం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన మాసం సతీష్ రెడ్డి అరుదైన పురస్కారానికి ఎంపికయ్యారు. సినిమా రంగంలో ఆయా విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రతి ఏటా దాసరి ఫిల్మ్ అవార్డ్స్ అందిస్తుంటారు. ఇటీవల విడుదలై విజయాన్ని సొంతం చేసుకున్న చిత్రానికి సతీష్ రెడ్డి డైరెక్టర్అఫ్ ఫోటోగ్రఫీ చేసిన చిత్రాలు సమ్మతమే,రాంప్ చిత్రాలకు డిఓపిగా పని చేస్నినదుకు దాసరి యువ ప్రతిభ అవార్డు!! 2025కు ఎంపిక చేసినట్లు అవార్డ్స్ కమిటీ ఫౌండర్ చైర్మన్ తుమ్మలపల్లి రామాసత్యనారాయణ , అవార్డు కమిటీ సభ్యులు తమ్మారెడ్డి భరద్వాజ, సి.కళ్యాణ్, వేలంగి నరసింహారావు తెలిపారు. మే 1న హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్ లో జరిగే అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో సతీష్ రెడ్డి దాసరి యువ ప్రతిభ అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేశారు

## పోస్టర్ ఆవిష్కరణ

*ఆలేరు ఏప్రిల్ 12 ప్రభాతవా*

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆలేరు మండలం కమిటీ అధ్యర్యంలో తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ చట్టం 2007 గ్రామ గ్రామాన అవగాహన కల్పించడం కోసం శనివారం పట్టణం లో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్ ఐ రజినికర్ చేతుల మీదుగా పోస్టర్, ఫ్లెక్సీ, ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జెనరల్ కుండె సంపత్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు చింతకింది మల్లయ్య,జిల్లా నాయకులు బొమ్మకంటి లక్ష్మి ్మ నారాయణ,కొలనుపాక అధ్యక్షులు గాదె రాజిరెడ్డి,పాలిగాల రాములు,వల్లల మధు సుధన్,సంగు రవీందర్,దూడలా స్వామి,గుండు జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లిలో గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శనివారం భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి రామిడి సురేందర్ రెడ్డి



ఆధ్వర్యంలో బిజెపి నాయకులు గావ్ ఛలో బస్తీ ఛలో అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వము తెలంగాణకి ఇచ్చిన సహకారాన్ని ప్రజలకు వివరించడానికి అలాగే కేంద్ర ప్రభుత్వము చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగపూరి విక్రమ్, ఎగ్గేటి శ్రీధర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తుల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రం ప్రారంభం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించే రథోత్సవాలు, నాగబెల్లి ఉత్సవాల కోసం జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పదో తరగతి 1983 - 84 బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తుల దాహార్తి తీర్చడం కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జెడ్పి మాజీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటి



చైర్మన్ ఇంగిలే రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పి మాజీ చైర్పర్సన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటి చైర్మన్ రామారావులు మాట్లాడుతూ... 1983 - 84 10వ తరగతి జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల జమ్మికుంట బాల్యమిత్రులు కరోనా సమయం నుంచి సామాజిక సేవలో పాల్గొంటున్నారని, గత ఐదు సంవత్సరాలుగా ఇల్లందకుంట సీతారాముల బ్రహ్మోత్సవాలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. బాల్య మిత్రుల సేవా సమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం పదవ తరగతి చదువుకున్న మిత్రులమంతా బాల్య మిత్రుల సేవాసమితి ఏర్పాటు చేసుకొని గత ఐదు సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని, ఈ క్రమంలో ఇల్లందకుంట రామాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేలాది భక్తులకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కందుల సుధాకర్, ఆలయ కమిటి డైరెక్టర్లు బాల్య మిత్రుల సేవాసమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి మంద వెంకట్ రెడ్డి, కోశాధికారి డి. సంపత్, ఎదులాపురం నరేందర్, ఆర్. సంపత్ కుమార్, గుండా సురేందర్, మట్ట వాసుదేవరెడ్డి, వట్టేపల్లి ప్రకాశ్, బత్తిని సాంబయ్య లతో పాటు బాల్యమితుల సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల స్మారకార్థం వృద్ధులకు చీరల పంపిణీ

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం 2వ వార్డు మాజీ కౌన్సిలర్ మారేపల్లి బిక్షపతి వారి తల్లిదండ్రులైన కీ.శే. మారపల్లి లక్ష్మి కొమురయ్య జ్ఞాపకార్థం గ్రామంలోని వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. చీరల పంపిణీ కార్యక్రమానికి ఆర్య వైశ్య నాయకులు హీరో హోండా షోరూం యజమాని రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జీవితంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్య నేర్పిన గురువు, మార్గదర్శకులైన వారిని గుర్తు చేస్తూ గ్రామంలో వృద్ధులకు చీరల పంపిణీ చేయడం చాలా అరుదైన గొప్ప విషయమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అనేది ఒక ఉన్నతమైన లక్ష్యంతో పనిచేసే వారు మాత్రమే ఇలాంటి కార్యక్రమాలు

## మున్సిపల్ ఉద్యోగులను సన్మానించిన కమిషనర్ ఎండి. ఆయాజ్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

రాష్ట్రంలోనే 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి జమ్మికుంట మున్సిపాలిటి మొదటి స్థానంలో నిలవడానికి కృషి చేసిన తోటి మున్సిపల్ ఉద్యోగులను జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్ ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేశారని, రాష్ట్రస్థాయిలో 139 మున్సిపాలిటీల కంటే ముందంజలో జమ్మికుంట మున్సిపాలిటీ ఉందని కమిషనర్ ఎండి. ఆయాజ్ అన్నారు. అందుకు గాను ఆయనకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఇట్టి ప్రశంసా పత్రం నాకు రావడానికి నా తోటి ఉద్యోగస్తులే కారణమని, ఈ సమావేశంలో ముఖ్యంగా సిద్దూరి సంపత్ రావు, కడెం ఉపేందర్, మొగిలి (గోవిందా), ప్రవీణ్ రెడ్డి ఈ నలుగురు నాలుగు పిల్లర్లు లాగా నిలబడి ప్రతి ఒక్క ఉద్యోగస్తునికి సపోర్ట్ గా నిలబడి ఈ వసూలులో వారి వంతు వారు కృషి చేశారని ప్రశంసించి అందులో భాగంగా సిద్దూరి సంపత్ రావును బెస్ట్ పెర్ఫార్మెన్స్ కింద ప్రశంస పత్రాన్ని అందజేస్తూ శాలువాతో సన్మానించారు. తోటి ఉద్యోగస్తులు అందరికి అభినందనలు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ సువర్చల సహిత హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతిని వైభవంతో జరుపుకున్నారు. టెంపుల్ పూజారి కందాలై తిరువెంగల చార్యులు హనుమంతుడి కోసం ప్రత్యేక పూజలు ప్రదర్శించారు. ఈ పవిత్రమైన రోజున హనుమాన్ యొక్క ఆశీర్వాదాలను పొందడానికి భక్తులు పెద్ద ఎత్తున చిన్న హనుమాన్ జయంతి వేడుకలకు హాజరై హనుమంతున్ని మొక్కుకున్నారు. ఈ వేడుకలు ఆలయం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను ప్రదర్శించాయి.



చేస్తుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిట్టల శ్వేత రమేష్, అడ్వకేట్ కొత్తూరు రమేష్, మారపల్లి రామస్వామి, బుర్ర సంపత్, ముద్దమల్ల రవీందర్, పోతుల శ్రీనివాస్, ఇంజపెల్లి రవి, మారపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ భక్తులకు కొత్త జయపాల్ రెడ్డి అన్నప్రసాదం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న హనుమాన్ స్వాముల బిక్ష మూడవ రోజుకు చేరింది. శనివారం కొత్తపల్లి లోని జయపాల్ రెడ్డి ఫామ్ హౌజ్ లో అన్నమనేని రాంప్రసాద్ అన్నదాతగా వ్యవహరించారు. అనంతరం హనుమాన్ దీక్షపరులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. దాదాపు 300 మంది ఆంజనేయ స్వాములకు అన్నప్రసాదాన్ని అందజేశారు.

## కుల గణన డాటా ఎంట్రీ రెమ్యునరేషన్ ఇప్పించండి

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే విజయవంతం చేసినటువంటి ఎన్యుమరేటర్లు, డాటా ఎంట్రీ ఆఫరేటర్లకు ఇచ్చే రెమ్యునరేషన్ మాత్రం ఇంత వరకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారంటూ ఆఫరేటర్లు శుక్రవారం రోజున ప్రభాతవార్తతో తెలుపుతూ ఆవేదన చెందుతున్నారు. గత నవంబర్, డిసెంబర్ నెల వరకే డాటా ఎంట్రీ పూర్తి చేసిన దాదాపు 200 పైచిలుకు మందికి రెమ్యునరేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని తెలిసింది. ఎన్యుమరేట్లకు, డాటా ఎంట్రీ ఆఫరేటర్లకు ఇవ్వాల్సిన రెమ్యునరేషన్‌కు సంబంధంచిన అన్ని వివరాలు జిల్లాకు చిగురుమామిడి మండల పరిషత్ నుండి ఇది వరకే పంపించినట్లు తెలిసింది. కానీ ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు వాటికి సంబంధించిన అమౌంట్ మంజూరు కాలేదని, మంజూరు అయిన వెంటనే వారికి అందజేస్తామని అంటున్నారు. దాదాపు ఆరు నెలల సమయం కావస్తున్నందున ఆఫరేటర్లుకు వచ్చే రెమ్యునరేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. కాబట్టి అధికారులు ఇట్టి విషయంపై తక్షణమే స్పందించాలని వారు కోరుతున్నారు.

## మిషన్ భగీరథ లీకేజీకి మరామ్మత్తు చెయ్యండి

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలో నిత్యం ఏదో ఓచోట కొనసాగుతున్న మిషన్ భగీరథ లీకేజీలు షరా మామూలే అవుతున్నాయని మండల ప్రజలు అంటున్నారు. వివరాల్లోకి వెళితే కొండాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు బుర్ర శ్రీనివాస్, బుర్ర స్వామిలు మాట్లాడుతూ తమ వ్యవసాయ



పొలంలో గత కొన్ని నెలల నుండి నిత్యం మిషన్ భగీరథ లీకేజీతో నీరు వృధా అవుతుందని అంటున్నారు. తాము గతంలో ఇదే చోట లీకేజీ అయిందని మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకువచ్చామని, అప్పుడు తాత్కాలిక మరామ్మత్తు చేసి వదిలివేశారని ప్రస్తుతం అదే సమస్య మళ్ళీ పునరావృత్తం అయిందని శుక్రవారం రోజున ప్రభాతవార్త ద్వారా ఆరోపిస్తున్నారు. ఈ లీకేజీ వలన వచ్చే నీరు తమ పొలం మీద నుండి ఇతర పొలాలకు వెళ్ళడం వలన వారితో మాటలు పడవల్సి వస్తుందని రైతులు స్వామి, శ్రీనివాస్‌లు అంటున్నారు. గతంలో జరిగిన లీకేజీ వలన తమ పంట నాశనం అయిందని దానికి ఇస్తామన్న నష్ట పరిహారం ఇప్పటి వరకు ఇవ్వకపోగా ఇప్పుడు మళ్ళీ ఈ విధంగా నష్ట పోవాల్సి వస్తుందని అంటున్నారు. కాబట్టి ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది ఫీల్డ్ విచారణ చేసి రైతులను వెంటనే ఆదుకోవాలని కోరుతున్నారు.

## పొన్నసేవపై శ్రీ రామచంద్రుని ఊరేగింపు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

తొమ్మిది రోజులపాటు గంభీరావుపేట మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ సీతారామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన శనివారం రాత్రి స్వామివారు పొన్నసేవపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారికి మంగళహారతులు సమర్పించి దర్శించుకున్నారు.



# మహిళా సాధికారతే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం

### మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మోవో సొసైటీ సహకారంతో ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో 20 మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అందులో భాగంగానే మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చుడానికి ప్రభుత్వం ఇప్పటికే స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్ల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఆ క్రమంలోనే మహిళలకు ఎలక్ట్రికల్ ఆటోలు నడపడంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం మొదలు పెట్టిన మహిళలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాల ద్వారానే మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు మేలు చేకూరిందని, ప్రయాణాలకు అయ్యే ఖర్చు ఇప్పుడు వారి కుటుంబాలకు మిగులుగా మారిందన్నారు. ఎలక్ట్రికల్ ఆటోలు నడపటంలో మహిళలకు శిక్షణ ఇవ్వడమే కాకుండా ఆటోల కొనుగోలు కోసం వారికి పెట్టుబడి సాయమం దిస్తామ న్నారు. మహిళలు టీవీ సీరియళ్లకు పరిమితం కాకుండా ప్రభుత్వపరంగా కల్పించే అవకాశాలతో ఉపాధి పొందాలన్నారు. ఈఆటోల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడం ద్వారా మహిళలు నికర ఆదాయం పొందగలుగుతారని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన ప్రమాణాలకు, ఖర్చులకు అనుగుణంగా సంపాదించడం తప్పనిసరి అయిన పరిస్థితుల్లో మహిళలు కూడా సంపాదిస్తే వారి కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయన్నారు. రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభా రాణి మాట్లాడుతూ మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇంతకుముందు మహిళలకు బ్యూటీషియన్, టైలరింగ్ వంటి వాటిల్లో మాత్రమే శిక్షణ ఇవ్వగా ఇప్పుడు డ్రైవింగ్ లోను శిక్షణ ప్రారంభించామన్నారు. మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఆటో డ్రైవింగ్ శిక్షణ ద్వారా ఇప్పటికే హైదరాబాదులో చాలామంది ఉపాధి పొందుతున్నారని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో మొబైల్, టీవీ, మోటార్ రంగంలోనూ మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని శోభారాణి వివరించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకుల మంజూరు వంటివి ఇందులో భాగమని అన్నారు. మహిళ ఆటో డ్రైవర్లు నిర్దిష్ట గమ్యాన్ని సురక్షితంగా చేరుస్తారని తెలిపారు. ప్రజా రవాణాను మహిళలే ఎక్కువగా ఉపయోగిస్తారని, ఆ రవాణా సాధనాలను నడిపించేవారు కూడా మహిళలే అయి ఉండాలని అన్నారు. కరీంనగర్ లో ప్రవేశపెట్టిన ఈ డ్రైవింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకొని దేశంలోని మహిళలకు కరీంనగర్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా ప్రాంగణంలో వివిధ శిక్షణలు పొందిన పలువురు మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మోవో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జై భారతి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మేనేజర్ సుధా రాణి, సీఐ శ్రీలత, జిఎం సుభద్ర, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

సాంఘీక శాస్త్రం ద్వారా విద్యార్థులకు సామాజిక అవగాహన పెరుగుతుందని ముఖ్యంగా సమాజంలో నిర్వర్తించాల్సిన భాద్యతల గురించి స్పష్టంగా తెలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో విద్యార్థులకు జోనల్ స్థాయిలో నిర్వహించినటువంటి సాంఘీకశాస్త్ర ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రశంసా పత్రాల ప్రధానం సమావేశానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు సాంఘీకశాస్త్రంలో పట్టు సాధించాలనే పట్టుదల కల్గి ఉండాలన్నారు. విషయాలను సమగ్రంగా తెలుసువోడం, సమాజం పట్ల చక్కటి అవగాహన కలుగుతుందన్నారు. నేడు చాలా మంది అవగాహనలేమితో ఉండడం చాలా విచారకరమని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు అన్ని రకాలుగా అత్యుత్తమ భోదనతో పాటు శిక్షణ ఇప్పిస్తు విషయంలో పట్టు సాదించే విధంగా ప్రణాళికను రూపొందించి చక్కగా అమలుపరుస్తున్నామని చెప్పారు. ఏ పోటీ పరీక్షల్లో అయిన అంశం గురించి ప్రశ్నలు అడుగుతారని, ఈ అంశం ద్వారా విజయం పొందుతారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. అంశం యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని పాఠశాల స్థాయిలో చక్కటి శిక్షణను ఇస్తున్నామని, విజయమే లక్ష్యంగా ముందుకు పయనింపచేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో గత నెలలో న్యూఢిల్లీకి చెందినటువంటి ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి జోనల్ స్థాయి అంతర్జాతీయ సాంఘీక శాస్త్రం ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి బొంగోని కార్తికేయబంగారు పతకం, హరి శ్రీహరిణి బంగారు పతకం, యం. విఘ్నేష్చంద్ర రజత పతకం, యం. హిమేశ్ చంద్ర బంగారు పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు విజేతలకు అభినందనలు తెలియజేసి పుష్పగుచ్చాలతో పాటు ప్రశంసా పత్రాలను ప్రధానంచేసి భవిష్యత్ మరిన్ని ఘనవిజయాలను నమోదు చేసి పాఠశాలకు వన్నె తేవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .



## ఆర్విన్ ట్రీలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ వాసుదేవ కాలనీ, ఆర్విన్ ట్రీ పాఠశాలలో ప్రీ ప్రైమరీ చిన్నారులకు యూకేజీ గ్రాడ్యుయేషన్ డే అట్టహాసంగా శనివారం జరిగింది. పాఠశాల చైర్మన్ బి. రమణా రావు, డైరెక్టర్ విజయలక్ష్మి హాజరై జ్యోతి ప్రజ్వలనతో ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లల తొలి విద్యా ప్రయాణంలో ఈ ఘట్టం మరచిపోలేని స్మరణగా మిగులుతుందన్నారు. డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులు తమ మొదటి విద్యా ప్రయాణం ఇక్కడి నుంచే మొదలవుతుందని తెలిపారు. విద్యార్థులకు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లను అందజేశారు. పిల్లల బాల్యంలో తొలి విజయానికి వేదిక అయిన ఈ గ్రాడ్యుయేషన్ డే లో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## అల్ఫోర్స్ లో గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నాణ్యత విద్యను అందించాలని, వారికి అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సాహం అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలలో వేడుకగా




నిర్వహించినటువంటి గ్రాడ్యుయేషన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై వారు మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యత విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందన్నారు. విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటీ పరీక్షలలో అగ్రగామిగా ఉంటారని చెప్పారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు నాణ్యతమైన విద్యతో పాటు ప్రోత్సాహంతో అందిస్తూ పలు విషయాల పట్ల సమగ్రంగా అవగాహన పెంపొందించాలని సూచించారు. పాఠశాల విద్యా ప్రణాళికలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేయడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ చాలా చక్కటి వినూత్నంగా కార్యక్రమాన్ని చేపడుతున్న నరేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నాటికలు, నృత్యాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయస్థాయిలో పారమిత విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఫౌండేషన్ (ఐ.ఓ.ఎఫ్) ఢిల్లీ వారు వివిధ సబ్జెక్టులకు నిర్వహించిన ఒలింపియాడ్ పోటీలలో కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ ర్యాంకులను సాధించారు. అందులో భాగంగా 9వ తరగతికి చెందిన శక్తికిరణ్ శెట్టి జనరల్ నాలెడ్జ్ సబ్జెక్ట్ లో అంతర్జాతీయ స్థాయిలో 2 వ ర్యాంకు, 9వ తరగతికి చెందిన అర్హాన్ లతీఫ్ , గణితం సబ్జెక్ట్ లో అంతర్జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు సాధించి ఆలిండియా సౌత్ జోన్ టాపర్లు గా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. వారితో పాటు 33 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్ట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో మెరిట్ సర్టిఫికేట్స్ సాధించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయస్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, టి.యస్.వి.రమణ, హన్మంత రావు, సమన్వయకర్తలు నాగరాజు, రాము, గైడ్ టీచర్స్ గర్శకుర్తి ప్రదీప్, సంధ్యా రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగాన్ని కాపాడే దిశగా.. కాంగ్రెస్ పాదయాత్ర..

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు సదయ్య

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగ విలువలను ప్రతి భారత పౌరుడు తన కర్తవ్యంగా భావించి, విలువలను కాపాడుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నేత మొలుగూరి సదయ్య అన్నారు. శనివారం ఏఐసిసి, టిపిసిసి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ల పిలుపుమేరకు గ్రామాలతో పాటు పట్టణాలలో జోరుగా జైభీం, జైబాపు, జై సంవిదాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ పేరుతో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న పాదయాత్రలకు గడప గడపకు విశేష అధారణ లభిస్తుందని, స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొంటున్నారని సదయ్య హర్షం వ్యక్తం చేసారు. మండె ఎండలనుసైతం లెక్క చేయకుండా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలంలోని గ్రామాలతో పాటు పట్టణంలోని మోత్కులగూడెం, హన్మండ్లపల్లి ప్రాంతాలలో సుడిగాలిలా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను స్మరించుకుంటూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ పార్లమెంట్ సాక్షిగా బిజెపి నాయకులు రాజ్యాంగ అవహేళనలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. దేశంలో న్యాయ సమానత్వం కోసం రాహుల్ గాంధీ గతంలో చేపట్టిన భారత్ జోడోయాత్ర మంచి సత్ఫలితాలనిచ్చిందని, అదే స్ఫూర్తితో మనమందరం రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సదయ్య పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని అవమానపర్చిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్షా తన వ్యాఖ్యాలను వెనక్కి తీసుకుని భారతజాతికి క్షమాపణలు చెప్పాలని, మత విద్వేషాలను రెచ్చగొట్టవద్దని హితబోధచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు గూడెపు సారంగపాణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పొనగంటి మల్లయ్య, పొనగంటి రామూర్తి, సాయిని రవి, యగ్గని శ్రీనివాస్, నాగేంద్ర, రాకేష్, రాజకొమురయ్య, రవి, సదానందం, పాతకాల అనిల్, బుడిగె శ్రీకాంత్, ఉడ్డుల మల్లయ్యలతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పలువురు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త

## ప్రజా విశ్వాసం, పార్టీ సిద్ధాంతంతోనే బిజెపి దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించింది

### -- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త: దేశ హితం కోసం పుట్టిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం, బిజెపి పట్ల ప్రజలకున్న విశ్వాసం, నమ్మకంతోనే 44 ఏళ్లలో దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ



దినోత్సవంను పురస్కరించుకొని శనివారం బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమం హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్ లో జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... దేశం కోసం కృషి చేస్తున్న బిజెపి ని సిఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకిస్తూ, బ్రిటిష్ వాళ్ళ కంటే బిజెపి ప్రమాదకరమని వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీని స్థాపించిన బ్రిటిష్ వాళ్లపై సీఎం రేవంత్ రెడ్డికి మమకారం ఎక్కువై వారిని కీర్తించే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. దేశాన్ని దోచుకున్న బ్రిటిష్ వాళ్లు సిఎం రేవంత్ రెడ్డికి గొప్పవాళ్లుగా కనిపించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాగే గతంలో బిజెపి గురించి హేళనగా మాట్లాడిన కెసిఆర్ కు బిజెపి శక్తి ఏంటో తెలిసి వచ్చి ఆయన ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. 16 నెలల్లో కాంగ్రెస్, రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు విసుగు వచ్చిందని, భవిష్యత్తులో ఇక తెలంగాణలో కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయవద్దనే కృత నిశ్చయానికి ప్రజలు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, పట్టణ ఉపాధ్యక్షులు యాళ్ల సంజీవ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, యాళ్ల లీల, బొడ్డు మహేష్, గంగిశెట్టి ప్రభాకర్, పోతుల సంజీవ్, తూముల శ్రీనివాస్, రావుల వేణు, కొమురయ్య, సబ్బని రమేష్, యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, వెంకటేష్, చంద్రమొగిలి, ఐలయ్య, పదారి అనిల్, గోస్కుల శ్రీనివాస్, అజయ్, రంజిత్, యాళ్ల రాజు, అనిల్, తాళ్లపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ పివి విగ్రహ ఏర్పాటుకు సహకారం అందిస్తా

### -- వొడితల ప్రణవ్ బాబు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: మాజీ ప్రధాని, స్వర్గీయ పివి నరసింహారావు విగ్రహ ఏర్పాటుకు ముందుకు రావడం హర్షనీయమని, ఆయన విగ్రహ ఏర్పాటుకు సహకారం



అందిస్తానని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం వొడితల ప్రణవ్ మాట్లాడుతూ పివి గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు అని అన్నారు. మహాత్ములు, మహనీయుల ప్రతిమలు విగ్రహాల రూపంలో ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం, శుభసూచకం అని అన్నారు. విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన పివి సేవా సమితి, అలయన్స్ క్లబ్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పివి సేవ సమితి అధ్యక్షుడు తూము వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్, అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి. మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఛలో ఎల్కతుర్తి పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ ఛలో ఎల్కతుర్తి పోస్టర్ ను శనివారం హుజూరాబాద్ పట్టణంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం 25 సంవత్సరాల క్రితం తెలంగాణ జాతిపిత కేసిఆర్ ఏర్పాటు చేసిన పార్టీ అని, మొక్కవోని ధైర్యంతో తెలంగాణ రాష్ట్ర సాధన చేసి దేశానికి స్ఫూర్తిగా కేసిఆర్ నిలిచారని అన్నారు. అంతటి గొప్ప పార్టీ రజితోత్సవాలు నిర్వహించుకుంటున్నారని, ప్రజలంతా భారీ సంఖ్యలో సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సంఘం ఐలయ్య, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గందె శ్రీనివాస్, కొండ్ర నరేష్, కమలాకర్ గౌడ్, పంజాల శ్రీధర్, దిల్ శ్రీను, తాటిపాముల రాము, మధు, డిష్ రమేష్, కేసరి మధుకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ సంపత్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామానికి చెందిన సముద్రాల శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ తిప్పారపు సంపత్ శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి వారి కుటుంబానికి తను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, యువజన కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు చల్లూరి రాహుల్, వెంకటేశ్వర పల్లి మాజీ సర్పంచ్ బోయిని రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మాసాడి కిషన్ రావు, నాగారం, వావిలాల కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్, వానరాశి జాన్, నాగారం ఉప సర్పంచ్ ప్రదీప్, యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.



## పొలంలోకి దూసుకెళ్లిన అనుమతిలేని ఇసుక ట్రాక్టర్

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలంలోని చల్లూరు మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన కుంచం మహేష్ ట్రాక్టర్ ఇసుక లోడ్ తో రవాణా జరుగుతుండగా డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ట్రాక్టర్ అదుపు తప్పి శనివారం పొలంలోకి దూసుకెళ్లడంతో విద్యుత్ స్తంభం విరిగి ట్రాక్టర్ పై పడడంతో ప్రాణాపాయం తప్పింది. ఇప్పటికైనా మైనింగ్, పోలీస్ అధికారులు దృష్టి సారించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త: హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం హుజూరాబాద్ పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఆలయ ఉద్యోగులు ప్రత్యేక స్వాగతం పలికారు. నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని ఆయన స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గందె శ్రీనివాస్, శ్రీధర్, విడవు అనురాగ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ నినాదం కాదు ప్రతి పౌరుడి బాధ్యత

**-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**-గోదావరిఖనిలో జై బాపు, జై బీమ్, జై సంవిదాన్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాజ్యాంగ పరిరక్షణ అన్నది కేవలం ఒక నినాదం కాదు, ప్రతి భారత పౌరుడి బాధ్యతని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో శనివారం జై బాపు, జై బీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజించి పాలించు తత్వంతో దేశాన్ని ముక్కలు చేస్తోందని అన్నారు. మోదీ సర్కారు సామాన్యుల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ ధనవంతులకే మద్దతు ఇస్తోందని, మత విద్వేషాలు రెచ్చగొట్టి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే చర్యలకు పాల్పడుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి పౌరుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం సంఘటితంగా పోరాటం చేయాలని, సమానత్వం, స్వేచ్ఛ, బంధుత్వం విలువలను కాపాడుకుంటూ, బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, మాజీ మేయర్ జాలి రాజమణి, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి పెద్దెల్లి తేజస్వి, నాయకులు పాతపల్లి ఎలయ్య, దాసరి ఉమాదేవి సాంబమూర్తి, గణ్ముకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సంఘాలు పోగొట్టిన అనేక హక్కులను సాధించిన టిబిజికెఎస్

**టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి**

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



జాతీయ సంఘాలు పోగొట్టిన అనేక హక్కులను గతంలో గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికెఎస్ తిరిగి సాధించిందని యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి హాజరై మాట్లాడారు. జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను మొదలుకొని తల్లిదండ్రులకు ఉచిత కార్పొరేట్ వైద్యం, మహిళలకు ఉద్యోగ అవకాశం, వికలాంగులకు ఉద్యోగ అవకాశం, మ్యాచింగ్ గ్రాంట్ పెంపు, ఉచిత ఏసి కనెక్షన్, లాభాల వాటా 16శాతం పెంపు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కార్మికులకు తెలంగాణ ఇంక్రిమెంట్ 80కి పైగా హక్కులతోపాటు కోల్ ఇండియా కంటే అదనంగా 16 హక్కులు సాధించు కున్నామని అన్నారు. టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చొరవతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఒప్పించడం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో కొన్ని కారణాల వల్ల పోటీ చేయలేకపోయామని, ఇప్పుడు గెలిచిన నాయకులు కార్మికుల సమస్యలు గాలికి వదిలేసి అధికారులకు వత్తాసు పలుకుతున్నారని, గత సంవత్సరం లాభాల వాటాలో కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని, రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థను ప్రైవేట్‌కి అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని, వారి నిజస్వరూపాన్ని కార్మికులకు త్వరలోనే తెలియజేస్తామని, రాబోయే రోజుల్లో కార్మికుల పక్షాన కార్మికుల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, ఐ.సత్యం, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతి, ముసుకుల అనిల్ రెడ్డి, సురేందర్, కూర తిరుపతి, రవితేజ, హరి ప్రసాద్, వెంకటేష్, దాసరి శీను, రత్నాకర్ రెడ్డి, అశోక్, రమేష్, లింగారెడ్డి, శశాంక్, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, చౌడ శ్రీనివాస్, ముక్కెర, మహేందర్, అవినాష్, శ్రీధర్, కమలాకర్, గెల్లు సదయ్య, రాజారాం, రాములు తదితరులున్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కాల్వ శ్రీరాంపూర్-ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కాసగొని నిర్మల కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్దన్ రెడ్డి అన్నారు గాం చలో బస్తి చలో కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో శనివారం మండలంలోని పెగడపల్లి గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా రేషన్ డీలర్లను కలిసి నరేంద్ర మోడీ ఇస్తున్నటువంటి రేషన్ గురించి వివరించాలని కోరారు అంగన్వాడి సెంటర్ లలో పిల్లలతోటి సరదాగా కార్యకర్తలు మాట్లాడి పౌష్టికాహారలు అందుతున్నాయా లేదా అని తెలుసు కొన్నారు అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి సిసి రోడ్లు ఉపాధి హామీ పనులు అంత్యోదయ కార్డుల కింద 35 కిలోలు ఇచ్చేటువంటి నిరుపేదలను వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించిన వారు మాట్లాడుతూ రైతు కూలీలకు 12000 ఎగపెట్టిందని కవులు రైతులు కూడా మాట ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇంతవరకు కూడా రెండు పసళ్ళకు రైతు భరోసా ఎగనాగం పెట్టి రెండు లక్షల రుణమాఫీ చేయకుండా అదేవిధంగా నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఇవ్వకపోవడం మహిళలకు గృహ జ్యోతి కింద 2500 రూపాయలు ఇవ్వకపోవడం అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేస్తుందన్నారు ప్రజలలో ప్రభుత్వం నమ్మకం కోల్పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాలే చేస్తుంది టిఆర్ఎస్ ఎలా మోసం చేసిందో కాంగ్రెస్ కూడా అలానే మోసం చేస్తుందని వారన్నారు వచ్చే ఎన్నికలలో బిజెపి పార్టీని ఆదరించి తీరుతామని ప్రజలు పార్టీకి ఓటేసి గెలిపిస్తామన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ ముందుంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చల్ల చంద్రమోళి మల్లోజ్ వెంకటేశ్వర్లు ఎండి రఫీ కూస రాజు గుడ్ల నరేష్ గుడిపాటి మనోహర్ రెడ్డి జంగా కిరణ్ రెడ్డి తిరుపతి రెడ్డి వడ్ల మహేందర్ ఏదునూరి వెంకన్న కోటగిరి రమేష్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ లక్ష్మణ్ డాక్టర్ వేణు తూముల రమేష్ గోపగాని రమేష్ ఆరెల్లి ప్రదీప్ ప్రవీణ్ చిదురాల రవి తదితరులు పాల్గొన్నారు



# మట్టిలో వృథా పోకుండా అవయవాలు మరొకరికి దానం చేయండి

**బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

మరణానంతరం మట్టిలో వృథా పోకుండా అవయవాలు మరొకరికి దానం చేయాలని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన తోట రాజయ్య ఇటీవల మరణించగా, మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ద్వారా దానం చేశారు. ఈ మేరకు శనివారం నేత్రదాన కుటుంబానికి అభినందనలు తెలుపుతూ సభ నిర్వహించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ అవయవ దానం అనేది అత్యున్నత మానవతా సేవ అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు లింగమూర్తి, లక్ష్మీ నారాయణ, వారి కుటుంబ సభ్యులు తోట భాగ్య, కుమారులు తోట సాగర్ నిరోష, అన్నదమ్ముళ్ళు తోట రవి, చిన్నయ్య, నల్లపు ప్రభాకర్, తోట చంద్రయ్య, తోట భ్యాగ్యమ్మ, తోట కర్ణ, తోట సతీష్, తోట లహరి తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

# అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈనెల 14న జిల్లా కేంద్రంలో నిర్వహించే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 14న ఉదయం 10.30గంటలకు బస్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సెక్టార్ 3 సింగరేణి పాఠశాలలో విద్యార్థులకు అంబేద్కర్ దేశానికి, సమాజానికి చేసిన కృషి అనే అంశంపై శనివారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుందర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో వంటశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పట్టణంలోని స్థానిక నీరుకుల రోడ్లో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం గుడి వెనుక ఉన్న ఆవరణలో వంటశాల భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. నల్ల సరస్వతి స్వర్గీయ బాలయ్య రిటైర్డ్ డిఎస్పి కుమారుడు నల్ల సతీష్ ఈశ్వర్ మణి దంపతులు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భవన నిర్మాణ దాతలను దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అయిల రమేష్, శంకరయ్య, అల్లం సత్యనారాయణ భాగ్యలక్ష్మి కృ, అబ్బు బుచ్చిరెడ్డి, మాటేటి శ్రీనివాస్, కుమారస్వామి, ఆరెపల్లి రత్నం, తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**పంటకాలం పూర్తయ్యే వరకు సాగునీరు అందించాం**
**తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు**
**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**
**చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**



**రామడుగు ప్రభాతవార్త,** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, యాసంగి పంట కాలానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించామని, తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు మండల కేంద్రంలో, గంగాధర మండలం కురిక్యాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శనివారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో 72 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే శ్రీపాద సాగర్, ఎస్ ఆర్ ఎస్ పి, కడెం వంటి ప్రాజెక్టులకు రూపకల్పన జరిగిందని అన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన జలయజ్ఞం కార్య క్రమంలో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు వరద కాలువ, కాకతీయ కాలువల ద్వారా సమృద్ధిగా సాగునీరు వస్తోందని తెలిపారు. చెప్పిన విధంగానే రెండు లక్షల రైతుల రుణమాఫీ, సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి కట్టింగులు లేకుండా కొనుగోలుకు ఆదేశించినట్లు తెలిపారు. చొప్పదండి నియోజక వర్గంలో ఎన్నడూ లేని విధంగా నిరంతరం సాగునీరు అందించి ఒక్క గుంట భూమి కూడా ఎండిపోకుండా చూశామని తెలిపారు. చొప్పదండి నియోజక వర్గాన్ని ఇరిగేషన్ హబ్ గా మారుస్తామని, కోనసీమను తలపించే విధంగా చేస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు నీడ, త్రాగునీరు వంటి సౌకర్యాలను కల్పించాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలీన్ కవర్లు అందు బాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోళ్లలో కట్టింగ్, కోతలు లేకుండా చూడాలని అన్నారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం సొమ్ము వచ్చేలా వెంట వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బీర్ల వెంకటేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మనపల్లి తిరుమల తిరుపతి, ఎంపీడీవోలు ఎమ్మార్వోలు, సింగిల్ విండో చైర్మన్లు పాల్గొన్నారు.

## కొండంత కాషాయ వర్ణమే

## కొండగట్టులో ఘనంగా హనుమాన్ చిన్న జయంతి

**భక్తులతో పోటెత్తిన అంజన్న ఆలయం**
**వేలాది భక్తుల మాల విరమణ**



**మల్యాల, ప్రభాతవార్త** కొలిచే భక్తుల కొంగు బంగారం కొండగట్టు అంజన్న సన్నిధి శ్రీ స్వామి వారి చిన్న జయంతి సందర్భంగా శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది, మూడు రోజులపాటు జరిగే జయంతోత్సవాల్లో భాగంగా దీక్షలు స్వీకరించిన భక్తులు తమ మాల విరమణకు వేల సంఖ్యలో కొండగట్టుకు తరలివస్తున్నారు, దీంతో కొండగట్టు ఆలయ పరిసరాన్ని కాషాయవర్ణ మయ్యాయి, కాగా రెండవ రోజు చైత్ర పౌర్ణమి శనివారం కావడంతో శ్రీ స్వామివారి జయంతి పురస్కరించుకొని శ్రీ స్వామివారికి ఆలయం తరఫున పట్టు వస్త్రాల అలంకరణ చేపట్టి,ప్రత్యేక అభిషేకాలు, సహస్ర పుష్పాలంకరణ, పంచామృత అభిషేకాలు, స్వామి వారికి ప్రీతికరమైన 1105 అరటి పండ్లు సమర్పించి రజక పూజ నిర్వహించారు, అంతే కాకుండా, అమ్మవారికి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారలకు ప్రత్యేక అలంకరణ జరిపి పూజలు నిర్వహించారు, శ్రీ స్వామివారి వెనకాల వెలిసిన క్షేత్ర పాలకుడు శ్రీ బేతాళ స్వామి వారి సన్నిధిలో కూడా అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు,జయంతి వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి అంజన్న దీక్షలు చేపట్టిన భక్తులు వేలాదిగా తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ లైన్ లో నిలబడ్డారు, ఒకవైపు దీక్ష పరులు మరోవైపు సాధారణ భక్తులతో ఆలయ క్యూ లైన్ లన్నీ నిండిపోయి శ్రీ స్వామివారి దర్శనానికి సుమారు రెండు గంటలు సమయం పట్టింది, ఇదిలా ఉండగా దీక్షపరులు తమ మాల విరమణకు క్యూ లైన్ లలో నిలబడి విరమణ అనంతరం పుణ్య స్నానాలు చేసి శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు, దిగువ స్టేజి నుండి కొండపైకి ఉచిత ఆర్టీసీ బస్సులను భక్తులు వినియోగించుకున్నారు, జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి ఇరువైపులా దీక్ష స్వాముల వాహనాలు పాదయాత్ర లతో రద్దీ మయ మయ్యాయి, అంతే కాకుండా కొండగట్టు జైశ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణ లతో మారు మోగింది, ఇదిలా ఉండగా, కొండపైన వసతుల లేని మూలంగా, అనేకమంది భక్తులు కొండపైన ఆగకుండానే ఎప్పటి కప్పుడు దీక్షలు విరమించుకుని వెళ్లిపోవడంతో పాటు,, అనేక ప్రాంతాల దీక్ష పరులు జయంతి రోజు శ్రీ స్వామివారిని దర్శించుకోవడం ఆనందగా వచ్చి వెళ్లడం వల్ల కొండ పైన పొద్దంతా మామూలు గానే రద్దీ కొనసాగింది, అయితే సోదర ప్రాంతాల నుండి కాలినడకన బయలుదేరిన దీక్ష స్వాములు మాత్రం మూడు నాలుగు రోజుల నుండి పాదయాత్రలు చేసి కొండపైకి చేరుకొని దీక్ష మీరు మనకు వేచి ఉండడంతో రాత్రిళ్ళు కూడా భక్తుల రద్దీ పోటెత్తింది, జయంతి ఉత్సవాలు ఆదివారం ముగుస్తున్నందున శనివారం అర్ధరాత్రి నుండి ఆదివారం తెల్లవారు జాము వరకు కూడా నిరంతరం భక్తుల రద్దీ కొనసాగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు, జయంతి ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే హను మాన్ చిన్న జయంతి సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అని అన్నావ్ శ్రీ సాయినాథకి ప్రత్యేక పూజలు జరుగుతున్న అనంతరం తీర్థప్రసాదాలు అందించారు, అనంతరం అధికారులతో కలిసి ఆలయంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు,

## సాయిబాబా ఆలయంలో పూజలు



**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి పట్టణంలోని సాయిబాబా మందిరంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు,పల్లకీసేవా, అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈరోజు నుండి ట్రస్టు సభ్యుల విశేషమైన రోజుల లో వారి పేరుమీదా గోత్ర నామాలతో ఆలయ ట్రస్టు కమిటి నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో బాగంగా ఈరోజు మాడూరి శ్రీనివాస్శ్రావణి , పెద్ది సత్య నారాయణ కమల దంపతులు పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న, దూస రాము కొంజర్ల రవి,కొత్తపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**చొప్పదండి వార్త**

## జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు

**అలరించిన పల్లకి సేవ**



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఉదయం 9 గంటలకు జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు నిర్వహించారు శక్తిపీఠమైన లక్ష్మీ దేవి సరస్వతి దేవి లలితాదేవిల ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు అయినారు మధ్యాహ్నం పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు అమ్మవారిని కొనియాడుతూ అత్యంత భక్తిశ్రద్ధల మధ్య పల్లకిసేవ నిర్వహించగా అశేషభక్తులు అమ్మవారి నామస్మరణ లో నిమగ్నమై ఆటపాటలతో పల్లకి సేవ నిర్వహించారు అనంతరం ఉంజాల్ సేవ నిర్వహించగా భక్తులు కన్నుల విందుగా వీక్షించి తరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న తీర్థ ప్రసాదాలను అందజేశారు ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు ఆశీర్వచనాలను అందజేసి దీవించారు ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవలను అందించారు.

## కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

**కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడకుండా**
**నిర్వాహకులు ఏర్పాట్లు చేయాలి**
**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**గంగాధర. ప్రభాత వార్త**..గంగాధర మండలం కురిక్యాలలో స్థానిక సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యము అమ్మి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారుకొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ కొనుగోలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారుచొప్పదండి నియోజకవర్గం లో గుంట భూమి కూడా ఎండకుండా జనవరి నెలలోనే సాగునీరు అందించామన్నారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేసి, రైతులను ఆందోళనకు గురి చేశారన్నారు. రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు మార్చి ఏప్రిల్ నెలలోనే సాగునీరు ఇచ్చారని, జనవరి నెలలో తాగునీరు ఇచ్చిన చరిత్ర వారికి లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు సాఫీగా జరగడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిసిఓ రామానుజచార్యులు, సివిల్ సప్లై డిఎం రజినీకాంత్, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల రావు, తాసిల్దార్ అనుపమ, రాజగోపాల్ రెడ్డి,పురుమల్ల మనోహర్,బుర్గు గంగన్న, సత్తు కనుకయ్య, కరుణాకర్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, దికొండ మధు,ఆకుల ఆంజనేయులు, ముద్దం నగేష్,రెండ్ల శ్రీనివాస్,దోమకొండ మహేష్, అట్లా శేఖర్ రెడ్డి, గునుకొండ బాబు, జవ్వాజి మహేందర్, మేర్గ కొండయ్య, నల్లల రాజేంద్రర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**-కిష్టంపేట, చందుర్తిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

చందుర్తి ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలంలో ( ఐకెపి) ఆధ్వర్యంలో చందుర్తి , కిష్టంపేట గ్రామాల్లో ఇందిర మహిళా శక్తి ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించారని వెల్లడించారు.. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీ లకు ఇవ్వడం జరిగిందన్నారు, సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకున్నామని పేర్కొన్నారు.. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు. సన్న బియ్యం పై బీజేపీ రాజకీయం చేస్తుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని. బిజెపి ప్రభుత్వం ఇలాంటి పథకాలను తమ రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 600 కొట్లు పై చిలుకు, ఛందుర్తి మండల పరిధిలో 40 కొట్లు బ్యాంక్ లింకజ్ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు.. ఆనాడు చందుర్తి మండల కేంద్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటి మహిళా సంఘం బిల్డింగ్ నిర్మించినట్లు తెలిపారు.. చందుర్తి మండల మహిళా సమైక్య కు 30 లక్షలతో బస్సు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. మహిళలు ముందుకు వస్తె రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తాం అన్నారు.. రాజీవ్ యువ కిరణాలు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు, కిష్టంపేట గ్రామంలో శుద్ధ జల కేంద్రం, మిగిలిపోయిన రోడ్ల నిర్మాణాలకు, మహిళా సంఘ భవనం పూర్తి నిర్మాణానికి నిధులు కేటాయిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఒ శ్రీనివాస్, మార్కెటింగ్ డిపిఎం శ్రీనివాస్, ఐకెపి ఎపిఎం రజిత, సీసీలు వనజ, శ్రీనివాస్, రామచంద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ చేలు కల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, గోట్టే ప్రభాకర్, పులి సత్యం గౌడ్, బాణాల గంగారెడ్డి, సత్తిరెడ్డి, లక్ష్మారెడ్డి, రంజిత్, దారం చంద్రం తో పాటు పెద్ద ఎత్తున మహిళలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

చందుర్తి ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



హనుమాన్ జయంతి వేడుకలు శనివారం రోజున చందుర్తి మండలంలో ఘనంగా జరిగాయి, హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు ఉదయాన్నే హనుమాన్ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు, హనుమాన్ నామస్మరణతో గ్రామాలు మారుమోగాయి, మండలంలో బండపల్లి, చందుర్తి, మల్యాల, లింగంపేట, కట్ట లింగంపేట, మూడపల్లి తదితర గ్రామాల్లో హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి, బండపల్లి గ్రామంలో భక్తులకు గ్రామానికి చెందిన నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, అనంతరం హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## కొండాపూర్‌లో గావ్ ఛలో... బస్తీ ఛలో

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు చింతల పరశురాములు ఆధ్వర్యంలో గావ్ ఛలో... బస్తీ ఛలో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి, పూజలు నిర్వమించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురేష్, కొండాపూర్ బూత్ అధ్యక్షులు యశోద రాజు, సీనియర్ నాయకులు దండు శంకర్, దూర్ల శంకర్, తిరుపతి, బిక్షపతి, మల్లేశం, రాఘవులు, వైకుంఠం తదితరులున్నారు.

## అంగరంగ వైభవంగా ఎదురు గట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

**వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్**

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ప్రభుత్వ విప్ కు ఆలయ కమిటి సభ్యులు, అర్చకులు పూర్ణకుంభతో స్వాగతం పలికారు.. స్వామివారి దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ మన ప్రాంతంలో ఎంతో పురాతన ఆలయం ఉండటం మన ప్రాంత ప్రజల అదృష్టం అని అన్నారు. ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాజీ సర్పంచ్ లహరి కర్ణాకర్, ఆలయ చైర్మన్ గంగరాజు. వైస్ చైర్మన్ రాఘవరెడ్డి ,నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...



## శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రతాపరామకృష్ణ

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



హనుమాన్ జయంతి సందర్భంగా అగ్రహారం జోడు ఆంజనేయ స్వామివారిని జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాస్ స్వామి వారి ప్రసాదం అందజేశారు. అనంతరం ఎదురుగట్ల లో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మం గొప్పతనం గురించి వివరించారు. ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారూ. రేగుల మల్లికార్జున్, బండ మల్లేశం, శ్రీకాంత్, శేఖర్, రాహుల్ పాల్గొన్నారు..

## రామన్నపేటలో గావ్ ఛలో... బస్తీ ఛలో

కొనరావుపేట, ప్రభాతవార్త:

మండలంలోని రామన్నపేట గ్రామంలో బిజెపి నాయకులు గావ్ ఛలో... బస్తీ ఛలో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మోర్చ అధ్యక్షురాలు తీగల జయశ్రీ, మాజీ వైఎస్ ఎంపిపి రవీందర్ గౌడ్ పలు అభివృద్ధి పనులపై చర్చించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై ఈ సందర్భంగా వివరించారు. అనంతరం మహిళా మోర్చ అధ్యక్షురాలు జయశ్రీని ఘనంగా సన్మానించారు. బిజెపి రామన్నపేట బూత్ అధ్యక్షులు సుదగోని సాయికృష్ణ, ఉపాధ్యక్షులు గుడిసె మల్లయ్య, బుర్ర ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కొలనూర్ కరుణాకర్ రెడ్డి, సుధాకర్, రాజేశం తదితరులున్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడి కుమారుడికి ఎంబీబీఎస్ పట్టా

చందుర్తి ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రిగడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావు కుమారుడు సాహిత్ గాంధీ మెడికల్ కాలేజ్ హైదరాబాదులో 2019 నుండి 2025 వరకు వైద్య విద్యను పూర్తి చేసిన సాహిత్ కు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ నంద కుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ ఉత్సవాలలో ఎంబీబీఎస్ పట్టాను అందచేశారు. గడప సాహిత్ 1 నుండి 10 వ తరగతి వరకు రుద్రంగి గ్రామంలోనే చదివి మొదటి ప్రయత్నంలోనే గాంధీ మెడికల్ కాలేజ్ లో సీట్ సాధించాడు. భవిష్యత్ లో గ్రామీణ ప్రజలకు సేవలందించేలా ప్రత్యేక కోర్సులు చేయాలని, సేవా భావాన్ని కలిగి ఉండి పేద ప్రజలకు సేవ చేయాలని వైస్ ఛాన్సలర్ వారి సందేశం లో కోరారు. ఈ కార్యక్రమములో తల్లిదండ్రులు గడప రఘుపతి రావు, జ్యోతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంకు మకర తోరణం అందజేత

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామివారికి శనివారం మకరణ తోరణం అందజేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆంజనేయ స్వామికి మకర తోరణం అందించి, దండ నిర్వహించారు.

## చందుర్తిలో బీజేపీ గావ్ ఛలోబస్తీ ఛలో కార్యక్రమం

చందుర్తి ఏప్రిల్ 12 ప్రభాత వార్త:



కేంద్ర ప్రభుత్వం, దేశంలో బిజెపి పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి కార్య క్రమాలు, సంక్షేమ పథకాల గురించి చందుర్తి మండలంలో బిజెపి నాయకులు గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు, ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ దేశ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలతో పాటు, సుపరిపాలన అందిస్తున్నారని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మొకేలే విజయేందర్, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాకేష్ నాయకులు చిలుమల హనుమయ్య చారి, మోత్కుపల్లి రాజశేఖర్, చిర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలింగ్‌తో వృద్ధుల కేసులు పరిష్కారం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**
కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాష్ రావు,హన్మంత్ రెడ్డి,ఎం డి.యాకూబ్, పబ్బా శివానందం, విజయలక్ష్మి తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని సారంగపూర్,మెట్ పల్లి, వేండి వల్లి,,కథలవూర్,గొల్లవల్లి,వెల్కటూర్ మండలాలకు చెందిన ఆ కొడుకులను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయో వృద్ధుల చట్టం పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు.,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష, జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని, మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని,కారుణ్య నియామక ఉద్యోగులు తమ తల్లిని,కుటుంబ సభ్యులను నిరాదరిస్తే వారు చేసే ఉద్యోగం నుంచి నియామక ఉన్నతాధికారి వారిని ఉద్యోగం నుంచి తొలగించే అధికారం ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రాలు రాసిచ్చి ఆ వృద్ధ తల్లిదండ్రులను తమ వెంట తీసుకెళ్లారు.

# మహనీయులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాలను విజయవంతం చేద్దాం

**జయంతి ఉత్సవ కమిటీ పిలుపు**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :**



దేశ పౌరుల హక్కులను భారత దేశ ఔన్నత్యాన్ని దశ దిశల విస్తరించి ప్రపంచ పటంలో నిరంతరయంగా వెలుగొందుతున్న మహనీయులు భారతరత్న బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతోత్సవాలను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా జయంతోత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్లు నక్క విజయ్ కుమార్, పేట భాస్కర్, బొల్లి శేఖర్, బెజ్జంకి సతీష్,బంగారు దీపక్ లు పిలుపునిచ్చారు. శనివారం తహశీల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉత్సవ కమిటీ, దళిత సంఘాల నాయకుల తో కలిసి జయంతోత్సవ కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ..జిల్లా నలుమూలల దళిత బహుజన,అనగారిన ప్రజలు జయంతి ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవ కమిటీ కన్వీనర్లు,దళిత నాయకులు మకిలి ఇజ్రాయిల్, ధారా రమేష్ బాబు,నక్క సతీష్, బొల్లె గంగారం, భువనగిరి దేవయ్య, బాలె శంకర్ ,నక్క జీవన్, దుమాల గంగారం, దాసరి సతీష్ ,దుమాల రాజ్ కుమార్, గిరిధర్ , నక్క రమేష్, సురేందర్, గంగాధర్, నక్క గంగాధర్, మేకల పవన్ ,గంగాధర్, దొబ్బల వేణు, పోడేటి సునీల్, దుబ్బాక రమేష్ , ధోని పాల శంకర్, దుబ్బాక రమేష్, గజ్జల రాజు, ధూమ్ ధామ్ రవీందర్, ముదిగం రాజేందర్, దివాకర్, ముత్తు, చిర్ర శివకృష్ణ , మల్యాల అనిల్ కుమార్, బాపురపు గంగన్న, తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేత

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలో శనివారం ఎండపల్లి మండలానికి చెందిన బైకనీ శరణ్య జాతీయస్థాయి ఫుట్ బాల్ ఎస్ జి ఎఫ్ అండర్ 19 పోటీలకు ఎంపికైన సందర్భంగా జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింహ యాదవ్ విద్యార్థినికి ప్రయాణ ఖర్చుల కోసం 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో కూడా తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన నర్సింహ యాదవును జగిత్యాల వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మారేపల్లి కృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి జూలపల్లి సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు గంగాధర్, వెంకటేష్, కమలాకర్ రెడ్డి, బొమ్మనవేని సతీష్, కాజా మియా, శేఖర్, మారేపల్లి శ్రీనివాస్ రెడ్డి లు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘము అధ్యక్షులు కొమ్మ ఐలయ్య, మెండే రాజయ్య, మల్లెత్తుల కనుకయ్య, మారం వెంకటరమణ, కొమ్మ పోచాలు, మల్లెత్తుల నరసయ్య, పొలగాని సతీష్, బాణాల కొమురయ్య, ఎండి. సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు గడువును మరో 10 రోజులు పొడగించాలి

**ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువను మరో 10 రోజుల పాటు పొడగించాలని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశం కింద రుణాలు మంజూరు చేయడం కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం గత రెండు రోజులుగా సర్వర్ డౌన్ వల్ల పనిచేయక పోవడం మూలంగా అనేక మంది ఆశావాహులు అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారని, మరో 10 రోజులు దరఖాస్తు తేదీని పొడిగించడంతోపాటు తహశీల్దార్ కార్యాలయాల్లో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెను వెంటనే ఇచ్చే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14 తేదీ చివరి తేదీ ప్రకటించినప్పటికీ చివరి మూడు రోజులు ప్రభుత్వ సెలవులు కావడం, 10వ తేదీ నుండి సర్వర్ బిజీ వల్ల అప్లికేషన్ తీసుకోకపోవడం లాంటి అనేక ఇబ్బందులు నిరుద్యోగులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అనేక కుటుంబాలు వాళ్ల పిల్లలకు పెళ్లిళ్లు అయి ఎవరి కుటుంబం వారుగా జీవిస్తున్నప్పటికీ రేషన్ కార్డులు లేక ఒక రేషన్ కార్డుకు ఒకరే దరఖాస్తు చేసుకోవాలని నిబంధనతో మిగతా కుటుంబ సభ్యులు అనర్హులుగా మారుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా వాదంతో ఆలోచించి రేషన్ కార్డుకు ఒక్కరు అనే నిబంధనను సడలించి పెళ్లిళ్లు చేసుకొని వేరే కుటుంబంగా జీవిస్తున్న ఆ కుటుంబ పెద్దను రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హుడిగా చూస్తే అనేక కుటుంబాలు లాభపడే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు.

# మంథని వార్త



## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు సమర్పించాలి

**ముత్తారం, ప్రభాతవార్త:**
ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు సమర్పించాలని ఎంపిడిఓ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆది, సోమవారాల్లో ప్రభుత్వ సెలవు దినాలు ఉన్న సందర్భంగా మండలంలో రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తులు చేసుకునే వారు దరఖాస్తులను ఎంపిడిఓ కార్యాలయంలోని ప్రజా పాలన విభాగంలో సమర్పించాలని ఆయన సూచించారు.

## నేడు మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు వర్ధంతి

**ముత్తారం, ప్రభాతవార్త:**



పేదల అభ్యున్నతే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స ర్వగీయ శ్రీపాదరావు వర్ధంతిని నేడు ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో గల విగ్రహం వద్ద నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొంటారని తెలిపారు. ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## సిఐటియు విరాళాల సేకరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్జీ 1 పరిధిలోని జిడిఎ 2, ఓసిపి 5 ఉద్యోగుల నుంచి శనివార సామాజిక ఉద్యమ నిధికి విరాళాలు సేకరించారు. ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు పాల్గొని ఉద్యోగుల నుంచి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారులకు విరాళాలు ఇచ్చి అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు, కార్యదర్శి మేదరి సారయ్య, ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమోళి, మెండే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎస్‌కె గౌస్, సానం రవి, వంగల రామన్న, పి.శ్రీనివాస రావు, అన్నబోయిన శంకర్, ఈద వెంకటేశ్వర్లు, పెనుమల్ల శ్రీనివాస్, చిలువేరి రవీందర్, గోవర్ధన్ రావు, మేదరి కుమార్, సాన బోయిన సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుకలు

**రాయికల్ ప్రభాతవార్త:**
రాయికల్ పట్టణంలోని నాగారం హనుమాన్ ఆలయంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్సవాలతో స్వామివారికి 54 కలిశాలతో ఘనంగా అభిషేకాన్ని నిర్వహించారు. జయంతి ఉత్సవానికి హనుమాన్ మాల ధార స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ సీతమ్మను కనుగొన్న ఆనందంలో హనుమంతుడు అశోక వనాన్ని ధ్వంసం చేసి, రావణ సైనికులను హతమారుస్తాడని అనంతరం రావణాసురుని సైన్యం హనుమంతుని తోకకు నిప్పంటించగా ఆ తోకతో హనుమంతుడు సగం లంకను దహనం చేయగా హనుమంతుడు రావణ సైన్యంపై విజయం సాధించినందుకు గుర్తుగా చైత్ర శుద్ధ పౌర్ణమి రోజును హనుమంతుని విజయోత్సవంగా, జయంతిగా హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపడుతారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, ధర్మకర్తలు రాయిళ్ల ప్రభాకర్, ఓజ్జాల రాజిరెడ్డి, నోముల జ్యోతి, సందేల గణేష్, కల్లెడ రాజు, సిర్ప మణిదీప్, మనోజ్, అర్చకులు మునుగోటి భరత్ శర్మ, సాయి, సుధీర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

## ధర్మపురి క్షేత్రంలో హనుమాన్ భక్తుల సందడి

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకల్ని శనివారం వైభవంగా నిర్వహించారు.స్థానిక హనుమాన్ భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు ఉదయం వేళలో గోదావరి స్నానాలు ఆచరించి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు.వేలాది మంది భక్తులు క్షేత్రానికి తరలిరావడంతో క్షేత్రంలో హనుమాన్ భక్తుల సందడి కనిపించింది. ఆలయం ముందు భక్తులు బారులు తీరగా భక్తుల సౌకర్యం కోసం దేవాలయంలో చలువ పందిళ్ళు,మంచినీటి సౌకర్యం కల్పించారు. దర్శనం అనంతరం హనుమాన్ భక్తులు దీక్షలు



విరమించారు.దేవాలయం లోని అన్ని ఆలయాల్లో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నుండి రాత్రి వరకు క్షేత్రంలోహనుమాన్ భక్తుల సందడి కనిపించింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

# శోభాయమానంగా హనుమాన్ జయంతి వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త :


వీహనుమాన్ జయంతి సందర్బంగా గొల్లపల్లి మండల వ్యాప్తంగా ఆలయాలన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.భక్తులు శనివారం తెల్లవారు జాము నుంచే ఆలయాలకు చేరుకుని ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.ఆలయాల అర్చకులు తిరునహరి సత్యనారామాచార్యులు, అంజయ్య, అమర్‌ల వేదమంత్రాచ్చారణలతో పుణ్యాహవచనం ఆంజనేయస్వామికి పంచ అమృతాలతో అభిషేకం, హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి, బాలాంజనేయ స్వామి, శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి,బెస్త పల్లె ఆంజనేయ స్వామి, గౌతమ్ నగర్ ఆంజనేయస్వామి, రాఘవపట్నం గుండు ఆంజనేయ స్వామి,లక్ష్మపూర్ శ్రీగట్టు ఆంజనేయ స్వామి, ఆలయాలతో పాటు మండలంలోని గ్రామాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు శనివారం తెల్లవారుజాము నుంచి భక్తులు హనుమాన్ దేవాలయాలకు చేరుకుని స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఆలయాలు మార్మోగాయి రాఘవపట్నం, లక్ష్మ పూర్ ఆంజనేయస్వామి ఆలయాలు గ్రామానికి దూరంగా ఉండడంతో భక్తులకు



రాఘవపట్నంలో కాసారపు అరవింద్ గౌడ్, ప్రవీణ్ గౌడ్‌లు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు దాతలు, ఆలయ కమిటీల చే అన్న ప్రసాదం అందించారు. ఈ ఉత్సవాలలో ఆలయ కమిటీల చైర్మన్లు అనంతుల భూమయ్య,సింగిరెడ్డి మోహన్ రెడ్డి, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## గోవిందుపల్లెలో ఎడ్లబండ్ల పోటీలు


గొల్లపల్లి ప్రభాతవార్త :



హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని గోవిందుపల్లె ఆంజనేయ స్వామి ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు.పోటీలను నిర్వాహకులు జెండా ఊపి ప్రారంభించారు పోటీలు హోరాహోరీగా సాగాయి. పోటీలో గెలుపొందిన వారు మొదటి బహుమతి నేరెళ్ల నరేష్ గౌడ్ వెనుగుమట్ల పావుతుల బంగారం, రెండో బహుమతి దొనకొండ సుధీర్ శేకల్ల 100 గ్రాముల వెండి,మూడో బహుమతి గుండు మల్లన్న స్వామి తిరుమలపురం 60 గ్రాముల వెండి గెలుచుకున్నారు.దాతలు కేతిరెడ్డి భూమిరెడ్డి, ముస్కురాంరెడ్డి, మాదాసు మైపాల్, రాజేందర్, ఆలయ కమిటీ సభ్యులు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్షపరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వార్షిక పరీక్షల్లో ఆసక్తికర సమాధానం రాసిన విద్యార్థిని

చందుర్తి: ఏప్రిల్ 12 ప్రభాతవార్త:




చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ పాఠశాలలో 4వ తరగతి విద్యార్థిని ఆంగ్లంలో అడిగిన ప్రశ్నకు సమాధానం చాలా ఆసక్తిగా రాసింది. శనివారం పాఠశాలలో జరిగిన ఇంగ్లిష్ ప్రశ్నాపత్రంలో ఖీమీ అమ్మకు నచ్చినది నచ్చని వాటి గురించి రాయండిఖీ అని అడిగారు. అమ్మకు నానమ్మ, తాతయ్య నచ్చరని ఓ విద్యార్థిని సమాధానం రాయడంతో ఆ ఉపాధ్యాయుడు ఆశ్చర్య పోయారు. నేటికాలంలో ఇంట్లో కోడళ్ళకు అత్తమామల పట్ల ప్రేమ ఏ విధంగా ఉందో విద్యార్థి సమాధానం ద్వారా అర్థమవుతుందన్నారు. కుటుంబాల్లో మానవ సంబంధాలు, బంధాలు తెగిపోతుయని అనే దానికి ఈ జవాబు నిదర్శనమని వాపోయారు.

## నూతన నియామకం

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండలం నక్కలపేట గ్రామంలో అంబేద్కర్ కమిటీ కార్యవర్గాన్ని శనివారం ఏర్పాటు చేసుకోగా అధ్యక్షుడుగా గంజాయిల శివకుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే ఉపాధ్యక్షులుగా బచ్చుల కృష్ణ, ముడుగం రాయలింగు, ప్రధాన కార్యదర్శిగా అట్కపురం రాజు, కోశాధికారిగా అల్లూరి అంజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తల్లీ తండ్రులు లేని నిరుపేద ముస్లిం యువతి వివాహానికి ఆర్థిక సహాయం

బుగ్గారం ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు చాంద్ పాషా కూతురు సహిదా వివాహం ఈనెల 14వ తారీఖున సహిదా వివాహం నిశ్చయమైంది బంధువులు స్థానిక నాయకులకు తెలియచేయగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కి ఫోన్ చేసి విషయం తెలియచేయగా వెంటనే స్పందించి సాహిద కు వివాహానికి వెంటనే 5000.. రూపాయాలు ఫోన్ పే ద్వారా పంపించారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సాహిదా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బుగ్గారం మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, జంగా శ్రీనివాస్, నగునూరి రామగౌడ్,అహ్మద్ షరీఫ్,పరుమల సత్తన్న, కలిమ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఆదర్శ పాఠశల విద్యార్థిని ఎంపిక

ధర్మారం ప్రభాతవార్త :



ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న బైకని శరణ్య జాతీయస్థాయి ఫుట్ బాల్ అండర్ 19 పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, తెలిపారు. నవంబర్ నెలలో 25 నుండి 27 వరకు మహబూబ్ నగర్ జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 15 నుండి 21 వరకు మణిపూర్ రాష్ట్రంలో ఇంపాల్లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటుంది. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి పథకం తీసుకురావాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్ కుమార్, ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య, మేకల సంజీవరావు, విద్యార్థి తల్లిదండ్రులు అభినందించడం జరిగింది.

## హనుమాన్ భక్తులకు అన్నదానం


ధర్మపురి-ప్రభాతవార్త:



హనుమాన్ జయంతి సందర్భంగా వేద ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చే హనుమాన్ భక్తుల కోసం స్థానికులు కొందరు అల్పాహారం ఏర్పాటు చేయగా, మరికొందరు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అక్కనపెల్లి సునీల్ కుమార్ వందలాది మంది భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయగా స్థానిక హనుమాన్ల గడ్డ వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,రైస్ మిల్స్ వ్యాపారులు,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై జిఎంకు టిబిజికెఎస్ నేతల వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణిలో పలు సమస్యలపై ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్యకు విన్నవిస్తూ టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు. పోతన కాలనీ సబ్ స్టేషన్‌లో పూర్తి స్థాయిలో పర్మినెంట్ ఎలక్ట్రిషియన్స్‌ను నియమించాలని, ఓసిపి 3 కార్మికులకు హెచ్ఎంఎం మజ్దూర్ పరీక్షల్లో అర్హత తేదీని సడలింపు చేయాలని ఈ వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బు శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతి, ముసుకుల అనిల్ రెడ్డి, మల్లేశ్వర రావు, శ్రీనివాస్ రెడ్డి, కమలాకర్, బండి చంద్రశేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

-పంటకాలం పూర్తయ్యే వరకు సాగునీరు అందించాం
-తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు
-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలుప్రారంభం
-చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

రామడుగు ప్రభాతవార్త:

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, యాసంగి పంట కాలానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించామని, తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు మండల కేంద్రంలో, గంగాధర మండలం కురిక్యాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో 72 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే శ్రీపాద సాగర్, ఎస్ ఆర్ ఎస్ పి, కడెం వంటి ప్రాజెక్టులకు రూపకల్పన జరిగిందని అన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు వరద కాలువ, కాకతీయ కాలువల ద్వారా సమృద్ధిగా సాగునీరు వస్తోందని తెలిపారు. చెప్పిన విధంగానే రెండు లక్షల రైతుల రుణమాఫీ, సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి కట్టింగులు లేకుండా కొనుగోలుకు ఆదేశించినట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా నిరంతరం సాగునీరు అందించి ఒక్క గుంట భూమి కూడా ఎండిపోకుండా చూశామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గాన్ని ఇరిగేషన్ హబ్ గా మారుస్తామని, కోనసీమను తలపించే విధంగా చేస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా



ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు నీడ, త్రాగునీరు వంటి సౌకర్యాలను కల్పించాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలీన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోళ్లలో కట్టింగ్, కోతలు లేకుండా చూడాలని అన్నారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం సొమ్ము వచ్చేలా వెంట వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బీర్ల వెంకటేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మనపల్లి తిరుమల తిరుపతి, ఎంపీడీవోలు ఎమ్మార్వోలు, సింగిల్ విండో చైర్మన్లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం

**పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దంపతులు**

గోదావరిఖని, ప్రభాతవార్త:



జనగామలోని శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఘనంగా రుద్రాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మహోత్సవంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ ఠాకూర్ దంపతులు పాల్గొని ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండేలా దీవించాలని శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి వారిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. పలు ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే... హనుమాన్ జయంతి సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం లోని పలు దేవాలయాలను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రామగుండం ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత

**పాదయాత్రలో పాల్గొన్న కేకే మహేందర్ రెడ్డి, పీసీసీ కోఆర్డినేటర్ ఓవేజ్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు, పాదయాత్రలో సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పీసీసీ కోఆర్డినేటర్ ఓవేజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ర్యాలీగా తల్లి వెల్లి మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. రాజ్యాంగంలోని హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకు అతీతంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు దళిత గిరిజనులకు న్యాయం జరిగిందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం గ్రామస్థాయి నుండి యువకులు ప్రజలు చైతన్యం కావాలని కోరారు. గ్రామాల్లో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలకు మంచి స్పందన లభించిందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, బీసీ



సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు తోపాటు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

మల్లాపూర్, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాల్కొండ గోదావరి ఒడ్డున ఉన్న హనుమాన్ ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆత్మరాం,హనుమాన్ దీక్షా స్వాములు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సరోజన దంపతులకు స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనాలు అందజేశారు. రామభక్తుడు, వాయునందనుడు, పవనసుతుడు అయిన ఆంజనేయుడి అనుగ్రహం ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని.. హనుమంతుడి దీవెనలతో నా రాఘవపేట, కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు కోరుకున్నారు .అనంతరం మండల కేంద్రంలోని అన్నదాన మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గురిజెల లక్ష్మీ నారాయణ,మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, నాయకులు మద్దెల నాగేంద్ర బాబు,బైరి రవి కుమార్ యాదవ్,రాకేష్ యాదవ్, రాములు, రమేష్, ఆరవింద్ మరియు హనుమాన్ దీక్షా స్వాములు ఒడ్డము రవి,మంగలి ఆనంద్,సుద్ద రాజు కుమార్,ముండల తిరుపతి, కుడుక విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రావ్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ప్రభుత్వ విప్,జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ విప్ శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు జిల్లాకలెక్టర్ శ్రీ సత్యప్రసాద్ శనివారం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి చౌరస్తా వద్ద స్థలం పరిశీలన చేశారు. "మహానేత బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయం. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ముందు తరాలకు ప్రేరణగా ఉంటుందని ప్రజల కోరిక మేరకు జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ నిబంధనల క్రమం గా ఏర్పాటు చేస్తామని తెలిపినారుఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

## మారుమోగిన హనుమాన్ నామస్మరణ

**ఘనంగా హనుమాన్ జయంతోత్సవాలు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి డివిజన్ పరిధిలో హనుమాన్ జయంతోత్సవం సందర్భంగా హనుమాన్ దీక్షా స్వాముల హనుమాన్ నామస్మరణతో శనివారం ఆంజనేయస్వామి ఆలయాలు మారుమ్రోగాయి. ఈసందర్భంగా ఆంజనేయస్వామి ఆలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించి, జయంతోత్సవాలు నిర్వహించారు. మెటుపల్లి పట్టణంలోని కాశీభాగ్, గోల్ హనుమాన్, కన్యకపరమేశ్వరి ఆలయం, ఖాదీ ఆవరణతో పాటు, మండలోని బండ లింగాపూర్ గండి హనుమాన్, వెల్లుల్ల, జగ్గాసాగర్, ఆత్మనగర్, ఆత్మకూర్ గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, గండి హనుమాన్ ఆలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, ఏడిఈ దురిశెట్టి మనోహర్, ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గండి హనుమాన్ ఈ ఓ ముద్దం విక్రమ్ గౌడ్, చైర్మన్ రామనుజం రెడ్డి, దేవాదాయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**హనుమాన్ జయంతి సందర్భంగా సతీసమేతంగా**

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త:





చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఓదెల మండలం, రూపునారాయణపేట గ్రామంలోని శ్రీ భక్తంజనేయ స్వామి దేవాలయం శివ పంచాయతన నవగ్రహ మరియు ఆలయ 9వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆలయంలో అర్చన హోమ బలిహరణ మరియు నవగ్రహ పూజ మహోత్సవ కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులతోపాటు మండలంలోని ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.